# విశాల భారతి

తెలుగు దినపత్రిక

23-07-2026

www.vishalabharati.com
epaper.vishalabharati.com

గురువారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 198


## పేదలకు ఉచిత వైద్యం అందించాల్సిందే..!

- ప్రభుత్వ భూమి పొందిన ఆసుపత్రులకు ఉచిత బాధ్యత
- బసవతారకం ఆసుపత్రికి ప్రత్యేక మధ్యంతర ఆదేశాలు
- 25 శాతం పేదల కోటా అమలు చేయాలని స్పష్టీకరణ
- ఆరోగ్యశ్రీ వర్తించని క్యాన్సర్ బాధితురాలికి ఊరట
- రాష్ట్రవ్యాప్తంగా రాయితీ హాస్పిటళ్లపై సర్వత్రా చర్చ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ప్రభుత్వ భూమిని రాయితీ ధరపై పొందిన ప్రతి ప్రైవేటు దవాఖానా నిరుపేద రోగులకు ఉచితంగా వైద్యం అందించాల్సిన చట్టపరమైన బాధ్యత కలిగి ఉందని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం చాలా స్పష్టంగా తేల్చి చెప్పింది. రొమ్ము క్యాన్సర్‌తో తీవ్రంగా బాధపడుతున్న ఓ నిరుపేద మహిళకు వెంటనే ఉచితంగా చికిత్స ప్రారంభించాలని ప్రముఖ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్‌కు అత్యవసరమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన వివిధ జీవోల ప్రకారం ఇరవై ఐదు శాతం ఉచిత ఇన్‌పేషెంట్ కోటా కింద బాధితురాలిని వెంటనే ఆసుపత్రిలో చేర్చుకుని మెరుగైన వైద్యం అందించాలని మధ్యంతర ఉత్తర్వుల ద్వారా ఆదేశించింది. జగిత్యాల జిల్లా మల్యాల మండలానికి చెందిన బాలె భాగ్యమ్మ అనే వితంతువు కొంతకాలంగా రొమ్ము క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్నారు. స్థానిక కరీంనగర్ వైద్యులు మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్‌లోని బసవతారకం ఆసుపత్రికి వెళ్లాలని ఆమెకు సూచించారు. ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు చేయించుకున్న తర్వాత ఈ వ్యాధి ఆరోగ్యశ్రీ పథకం పరిధిలోకి రాదని యాజమాన్యం స్పష్టం చేసింది. చికిత్సకు అవసరమైన పూర్తి ఖర్చులను రోగభరించాలని తేల్చిచెప్పడంతో ఆమె తీవ్రమైన ఆందోళనకు గురై దిక్కుతోచని స్థితిలో నిలిచారు. పేదరికంతో సతమతమవుతున్న ఆ మహిళ ఇరవై ఐదు శాతం ఉచిత కోటా కింద తనకు చికిత్స అందించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని ఎంతో వేడుకున్నారు. అయినప్పటికీ యాజమాన్యం

మిగతా 2లో..

## రూ.400 కోట్ల అవినీతి ముత్యం

- తెలంగాణ ట్రాన్స్‌కో డీఈ ముత్యం వెంకటరమణ ఇళ్లపై ఏసీబీ దాడులు
- రాష్ట్రవ్యాప్తంగా మొత్తం పదిహేను ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు
- జీ+5 కమర్షియల్ భవనంతో పాటు పది అపార్ట్‌మెంట్లు గుర్తింపు
- భారీగా నగదు, కిలోల కొద్దీ బంగారం, వజ్రాభరణాలు స్వాధీనం
- నిబంధనలకు విరుద్ధంగా ఇంట్లో విదేశీ మద్యం బాటిళ్ల లభ్యం
- పట్టుబడిన ఆస్తుల విలువ దాదాపు రూ.400 కోట్లుగా అంచనా



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ విద్యుత్ రంగంలో సంచలనం రేపిన ఉదంతంలో భాగంగా ట్రాన్స్‌కో డివిజనల్ ఇంజినీర్ ముత్యం వెంకటరమణ అక్రమాస్తుల బండారం ఒక్కొక్కటిగా బయటపడింది. ఆదాయానికి మించిన ఆస్తుల ఆర్జన ఆరోపణల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఉదయం పూట అనూహ్యంగా రంగంలోకి దిగారు. విశ్వసనీయ సమాచారం మేరకు రాష్ట్ర రాజధాని ప్రాంతంతో పాటు వివిధ జిల్లాలలో విస్తరించిన ఆయన సామ్రాజ్యంపై ఉక్కుపాదం మోపారు. మాదాపూర్ కేంద్రంగా సాగుతున్న ఈ అనైతిక సంపాదన బాగోతంపై సుదీర్ఘ నిఘా పెట్టిన దర్యాప్తు సంస్థ పక్కా ప్రణాళికతో ఈ తనిఖీలను విజయవంతంగా ముగించింది. ఒక ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగి ఇంత భారీ స్థాయిలో అక్రమంగా

మిగతా 3లో..



## నీట్ లీకేజీపై కేంద్రాన్ని నిలదీసిన కాంగ్రెస్

- ఇబ్రహీంపట్నంలో 'చాత్రోంకి గూంజ్' కార్యక్రమం
- విద్యార్థుల అభిప్రాయాలు విన్న మంత్రి శ్రీధర్ బాబు
- ఎన్‌టీఏపై సంస్కరణలు, అమిత్ షా–ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాలకు డిమాండ్

05




## ఎగ్జామ్ పేపర్లను అమ్మిన వారిని

# జైల్లో పెట్టాలి


### కొడంగల్‌లో భారీ ర్యాలీ నిర్వహించిన సీఎం

- ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్
- రాహుల్, ప్రియాంక అరెస్టులను తీవ్రంగా ఖండించిన వైనం
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో విక్రయాలు ఆరోపణ
- విద్యార్థుల జీవితాలతో చెలగాటమంటూ ఆగ్రహం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ అలాగే ప్రియాంక గాంధీల అక్రమ అరెస్టులకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం నాడు కొడంగల్ గడ్డపై భారీ ధర్నాకు దిగారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపుతున్న జాతీయ నాయకుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షసాధింపు చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. కొడంగల్ పట్టణంలోని తన స్వగృహం నుంచి సుమారు కిలోమీటరు దూరం వరకు

మిగతా 2లో..



## తెలంగాణలో జనసేన దూకుడు

- జనసేన కార్యాచరణ ప్రారంభం
- స్థానిక సంస్థల ఎన్నికల లక్ష్యం
- పార్లమెంట్ వారీ పర్యటనలు
- చేవెళ్ల నుండి షెడ్యూల్ షురూ
- క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం
- శ్రేణుల్లో కొత్త ఉత్సాహం

02



## సీసీఐపై వైఖరేంటో చెప్పాలి

- సీసీఐ పునరుద్ధరణపై డిమాండ్
- కేటీఆర్ లేఖ విడుదల
- ఆరు ప్రశ్నలకు సమాధానాలు
- ఉపాధి అవకాశాలపై ఆందోళన
- ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి
- ఆదిలాబాద్ ప్రజల ఆకాంక్ష

03

## పవర్ కట్ లేనే లేదు

- ఎల్ నినో ప్రభావంతో 7,000 మెగావాట్ల అదనపు భారం
- తెలంగాణలో రికార్డు స్థాయిలో 16,500 మెగావాట్లకు పీక్ డిమాండ్
- దేశంలోనే ప్రథమంగా అత్యాధునిక ఎలక్ట్రిసిటీ అంబులెన్స్ సేవల ప్రారంభం
- విద్యుత్ సిబ్బందికి రూ. 1.20 కోట్ల భారీ బీమా సౌకర్యం
- గృహజ్యోతి కింద 53 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ లబ్ధి
- 30 లక్షల వ్యవసాయ పంప్‌సెట్లకు రూ. 14,000 కోట్ల సబ్సిడీ విడుదల



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఎల్ నినో ప్రతికూల వాతావరణ ప్రభావంతో వర్షాకాలంలోనూ వేసవిని తలపించిన విద్యుత్ డిమాండ్, పడిపోయిన జల విద్యుత్ ఉత్పత్తితో ఒకేసారి పడిన 7,000 మెగావాట్ల అదనపు భారాన్ని తెలంగాణ విద్యుత్ వ్యవస్థ అత్యంత సమర్థవంతంగా తట్టుకుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. సాధారణంగా వర్షాకాలంలో 11,000 మెగావాట్లుగా ఉండే పీక్ డిమాండ్ అనూహ్యంగా 16,500 మెగావాట్లకు చేరడం, మరోవైపు సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేక 2,000 మెగావాట్ల జల విద్యుత్ నిలిచిపోవడం డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థపై తీవ్రమైన షాక్ లాంటి ఒత్తిడిని తెచ్చిందని ఆయన పేర్కొన్నారు. అయినప్పటికీ విద్యుత్ సిబ్బంది అహర్నిశలు శ్రమించి, ముందుచూపుతో పక్కా ప్రణాళికలను అమలు చేయడం వల్లే ఈ సంక్లిష్ట పరిస్థితులను దాటుకొని ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా ఉచిత, నాణ్యమైన విద్యుత్‌ను అందించగలుగుతున్నామని సగర్వంగా తెలిపారు. హనుమకొండలోని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో విద్యుత్ రంగ ప్రగతిపై జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం ఈ కీలక విషయాలను మీడియా ముఖంగా సుదీర్ఘంగా వెల్లడించారు. విశాలభారతి, స్టేట్ బ్యూరో: హనుమకొండలోని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, సీఎండీ వరుణ్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని కాళేశ్వరం, దేవాదుల, సీతారామ వంటి బృహత్తర ఎత్తిపోతల పథకాలతో పాటు వర్షాభావంతో రైతులు బోర్ వెల్స్ ఎక్కువగా వాడటం వల్ల విపరీతంగా పెరిగిన విద్యుత్ అవసరాలను ప్రభుత్వం

మిగతా 2లో..

## జంతర్‌మంతర్‌లో అందరూ యాంటీ నేషనల్సే!

- ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద సీజేపీ ధర్నాపై బీజేపీ తీవ్ర ఆగ్రహం
- ధర్నాలో పాల్గొన్న వారంతా యాంటీ నేషనల్స్ అని విమర్శ
- నీట్ అభ్యర్థులు ఎవరూ లేరని స్పష్టం చేసిన రామచందర్ రావు
- రాహుల్ గాంధీ, అరవింద్ కేజ్రీవాల్ దేశాన్ని విడగొడుతున్నారని ఆరోపణ
- విదేశీ నిధులతో దేశంలో విధ్వంసానికి కుట్ర జరుగుతోందని వెల్లడి.
- కాంగ్రెస్ పార్టీ విభజన రాజకీయాలకు చరమగీతం పాడుతామని హెచ్చరిక



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాష్ట్రంలో బీజేపీ అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు ఢిల్లీ పరిణామాలపై మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీజేపీ పేరుతో జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న వారంతా పూర్తిగా యాంటీ నేషనల్స్ అలాగే యాంటీ సోషరల్ ఎలిమెంట్స్ అని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. అసలు ఆ సీజేపీ ధర్నాలో నీట్ పరీక్ష రాసిన అభ్యర్థులు ఎవరూ లేరని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాసం వద్ద రాహుల్ గాంధీ చేపట్టిన ధర్నాకు నిరసనగా రాష్ట్ర రాజధానిలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా కొన్ని శక్తులు ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి ఆందోళన కార్యక్రమాలను చేపడుతున్నాయని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను అప్రతిష్టపాలు చేసేందుకు కొందరు వ్యక్తులు నిరంతరం

మిగతా 2లో..



## అక్రిడిటేషన్‌కు గౌరవం లేదు

- ఫొటోగ్రాఫర్‌పై పోలీసుల దురుసు ప్రవర్తన
- బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద ఘటన
- తెలంగాణ టుడే సీనియర్‌పై దాష్టీకం
- జర్నలిస్టులపై పెరుగుతున్న ఆంక్షలు
- మీడియా సర్కిల్లలో తీవ్ర ఆగ్రహం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛ రోజురోజుకు ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించాల్సిన పాత్రికేయులకు రక్షణ కరువవుతోంది. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ జర్నలిస్టుల జీవితాల్లో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. క్షేత్రస్థాయిలో వార్తలు సేకరించే సమయంలో విలేకరులు తీవ్ర అవమానాలను ఎదుర్కొంటున్నారు. అధికారిక గుర్తింపు కార్డులు ఉన్నప్పటికీ పోలీసుల తీరు మారడం లేదు. ప్రజలకు వాస్తవాలు చేరవేయడమే నేరమన్నట్లుగా రక్షక భట వర్గాలు వ్యవహరిస్తున్నాయి. ఈ పరిస్థితులు జర్నలిస్టులను తీవ్ర మానసిక ఆవేదనకు గురి చేస్తున్నాయి. ప్రభుత్వాలు కేటాయించే అక్రిడిటేషన్ కార్డులు కేవలం కాగితపు ముక్కలుగా మిగిలిపోతున్నాయి.

మిగతా 3లో..




## డ్రంకెన్ డ్రైవింగ్ కేసులో వార్నర్

- పోలీసులకు చిక్కిన ఆస్ట్రేలియా స్టార్
- ఆగస్టు 18న తుది తీర్పు.. కెప్టెన్సీ కోల్పోయే ప్రమాదం

02

# పేదలకు ఉచిత వైద్యం అందించాల్సిందే..!

**మొదటిపేజీ తరువాయి**

ఆమె అభ్యర్థనను పూర్తిగా తిరస్కరించడంతో ఆమె చివరికి న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చింది. ఈ వ్యాజ్యంపై విచారణ చేపట్టిన ధర్మాసనం పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కీలకమైన ఆదేశాలను జారీ చేసింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు కోర్టులో బలమైన వాదనలు వినిపించారు. బంజారాహిల్స్‌లో సుమారు ఏడున్నర ఎకరాల విలువైన భూమిని కేవలం రాయితీ లీజుకు ఇస్తూ ప్రభుత్వం నాటి రోజుల్లో జీవో నంబర్ 434ను జారీ చేసిందని ఆయన వివరించారు. ఈ నిబంధనల అమలును నిరంతరం పర్యవేక్షించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేకంగా జీవో 80ను కూడా తీసుకువచ్చిందని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఉచిత వైద్యం అందించాలన్న పిటిషనర్ అభ్యర్థనను దవాఖాన వర్గాలు మోసపూరితంగా నిరాకరించాయని ఆయన తెలిపారు. తాము ఎలాంటి ఉచితాలను అడగడంలేదని ప్రభుత్వ భూమిని రాయితీపై తీసుకున్నందుకు గాను నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన వైద్య సేవలను మాత్రమే కోరుతున్నామని న్యాయస్థానానికి వివరించారు. న్యాయమూర్తి ఇరువర్గాల వాదనలను అత్యంత శ్రద్ధగా ఆలకించి పిటిషనర్‌కు తక్షణమే ఉచిత కోటా కింద వైద్యం అందించాలని ఆదేశించారు. బాధితురాలికి అందుతున్న చికిత్సను నిరంతరం పర్యవేక్షించడంతో పాటు ఇరవై ఐదు శాతం ఉచిత వైద్యానికి సంబంధించిన సమగ్ర నివేదికను సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. ఈ మధ్యంతర ఉత్తర్వుల తదుపరి విచారణను త్వరలోని తదుపరి తేదీకి కోర్టు వాయిదా వేసింది. ఈ తీర్పు కేవలం ఒక్క బాధితురాలికి మాత్రమే పరిమితం కాకుండా రాష్ట్రంలోని మిగిలిన రాయితీ ఆసుపత్రులన్నింటికీ వర్తిస్తుందా లేదా అనేది రాబోయే రోజుల్లో తేలనుంది. ప్రభుత్వ రాయితీలను అనుభవిస్తున్న అనేక ప్రైవేటు దవాఖానలు నిరుపేదలకు ఉచిత వైద్యం అందించే విషయంలో ఇప్పటివరకు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయనే ఆరోపణలు



బలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉన్నత న్యాయస్థానం వెలువరించిన ఈ తాజా మధ్యంతర ఉత్తర్వులు రాష్ట్ర వైద్య రంగంలో తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా కాగితాలకే పరిమితమైన పేదల ఉచిత వైద్య కోటా నిబంధనలు ఇకనైనా క్షేత్రస్థాయిలో పూర్తిగా అమలవుతాయని నిరుపేద రోగులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు పొందిన ప్రతి పెద్ద ఆసుపత్రి కూడా సామాజిక బాధ్యతను గుర్తెరిగి నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేధావులు అభిప్రాయపడుతున్నారు. వైద్య రంగంలో రోజురోజుకూ విపరీతంగా పెరిగిపోతున్న ఖర్చులను సామాన్య ప్రజలు భరించలేని దుస్థితిలో ఈ తీర్పు సరికొత్త భరోసానిస్తోంది. ప్రైవేటు ఆసుపత్రులు కేవలం లాభాపేక్షతోనే కాకుండా మానవతా దృక్పథంతో పేదలకు అండగా నిలవాల్సిన అవసరాన్ని ఈ ఉదంతం మరోసారి గుర్తుచేస్తోంది. ప్రభుత్వాలు కేటాయించే భూములు లేదంటే ఇతర రాయితీలు కేవలం యాజమాన్యాల లాభాల కోసమే కాకుండా ప్రజా సంక్షేమం కోసం ఉద్దేశించినవని స్పష్టమవుతోంది. ఇలాంటి చట్టపరమైన పోరాటాల ద్వారానే సామాన్యులకు సైతం నాణ్యమైన వైద్యం అందే అవకాశం కలుగుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. కోర్టు ఆదేశాల అమలు తీరును పర్యవేక్షించే బాధ్యతను ఆరోగ్య శాఖ అధికారులు మరింత బాధ్యతాయుతంగా నిర్వర్తించాల్సి ఉంటుంది. ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు ఉంటాయనే సంకేతాలను ఈ తీర్పు ద్వారా న్యాయస్థానం స్పష్టంగా పంపింది. బాధితురాలు బాలె భాగ్యమ్మకు త్వరలోనే పూర్తిస్థాయిలో నయం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ చారిత్రాత్మక పరిణామం రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుపేద రోగుల పాలిట ఒక శాశ్వత వరంగా మారుతుందని అందరూ భావిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేసే ఆసుపత్రుల భరతం పట్టడానికి ఈ తీర్పు ఒక బలమైన ఆయుధంగా ఉపయోగపడుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ మొత్తం వ్యవహారంలో ప్రభుత్వం కూడా తన వంతు బాధ్యతను మరింత కఠినంగా అమలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని పలువురు పేర్కొంటున్నారు. రాయితీలు పొందిన ఏ ఒక్క ఆసుపత్రి కూడా పేదలకు ఉచిత వైద్యం అందించకుండా తప్పించుకోకుండా నిరంతర తనిఖీలు చేపట్టాలి. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచి ప్రతి ఆసుపత్రిలోనూ పేదల కోటాలు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అని నిరంతరం పరిశీలించాలి. తప్పు చేసిన యాజమాన్యాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే నిరుపేదలకు పూర్తిస్థాయి న్యాయం జరుగుతుంది. బసవతారకం ఆసుపత్రి ఉదంతం కేవలం ఆరంభం మాత్రమేనని రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి కేసులు ఎన్నో వెలుగుచూసే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. ప్రజాధనంతో ముడిపడిన రాయితీ భూముల కేటాయింపులో పారదర్శకతతో పాటు నిబంధనల అమలు కూడా కచ్చితంగా ఉండాలి. పేద ప్రజల ప్రాణాలను కాపాడే వైద్య సేవలను వ్యాపార వస్తువులుగా మార్చకుండా చూసే బాధ్యత ప్రభుత్వాల పైనే ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో హైకోర్టు ఇచ్చిన ఈ ధైర్యవంతమైన మధ్యంతర ఉత్తర్వులు సామాన్య ప్రజలకు కొండంత బలన్నిచ్చాయి. రాబోయే విచారణలో కోర్టు ఎలాంటి తుది తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.



## డ్రంకెన్ డ్రైవింగ్ కేసులో వార్నర్

**విశాలభారతి, స్పోర్ట్స్ :**

ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ డేవిడ్ వార్నర్.. డ్రంకెన్ డ్రైవింగ్ కేసులో ఇరుక్కున్నాడు. ఈస్టర్ సండే రోజున మద్యం సేవించి వాహనం నడిపారు. అయితే పోలీసు చెకింగ్‌లో అతను చిక్కాడు. ఆస్ట్రేలియా జట్టు మాజీ ఓపెనర్ వార్నర్.. ప్రస్తుతం టీ20 బిగ్ బాష్ లీగ్‌లో సిడ్నీ థండర్ జట్టుకు కెప్టెన్సీ బాధ్యతలు చేపడుతున్నారు. బ్రీతింగ్ టెస్టులో వార్నర్‌కు పాజిటివ్‌గా తేలింది. అయితే డ్రంకెన్ డ్రైవింగ్ కేసులో వార్నర్ ప్రత్యక్షంగా కోర్టు ముందు హాజరుకాలేదు. ఆయన తరపున లాయర్ బాబీ హిల్ కోర్టుకు హాజరయ్యారు. మద్యం సేవించిన విషయాన్ని వార్నర్ అంగీకరిస్తున్నట్లు లాయర్ బాబీ తెలిపారు. మీరు వ్యాపారి అయినా, డాక్టర్ అయినా, బెస్ట్ ఓపెనింగ్ బ్యాటర్ అయినా.. డ్రంకెన్ డ్రైవింగ్‌తో అందరికీ ప్రమాదమే అని కోర్టు తన వాదనల్లో పేర్కొన్నది. అయితే ఆగస్టు 18వ తేదీన ఈ కేసులో కోర్టు తుది తీర్పును వెలువరించనున్నది. మద్యం తాగిన కేసులో దొరికిన డేవిడ్ వార్నర్‌కు.. సిడ్నీ థండర్స్ కెప్టెన్సీ బాధ్యతలు కోల్పోయే అవకాశం ఉన్నది.

# పవర్ కట్ లేనే లేదు

**మొదటిపేజీ తరువాయి**

విజయవంతంగా మేనేజ్ చేసిందని వివరించారు. రాష్ట్రంలో పవర్ కట్ అనేదే లేదని, వర్షాలు ఈదురుగాలుల వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల స్తంభాలు లైన్లపై చెట్లు కూలినప్పుడు మాత్రమే తాత్కాలికంగా విద్యుత్ అంతరాయం కలుగుతుందని, దీనిని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ పవర్ కట్‌గా భావించవద్దని ఆయన స్పష్టం చేశారు. ప్రజా బాట, పొలం బాట వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా అధికారులు స్వయంగా ప్రజల వద్దకే వెళ్తూ క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నారని అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. గత ప్రభుత్వ హయాంలో భారీ వడ్డీలతో సేకరించిన పాత రుణాలను రీస్ట్రక్చరింగ్ చేయడం ద్వారా సంస్థల రుణభారాన్ని గణనీయంగా తగ్గించి, ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణ డిస్కంలను దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలుపుతామని ఆయన గట్టిగా ధీమా వ్యక్తం చేశారు. విద్యుత్ సేవా ప్రమాణాలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో దేశంలోనే ప్రథమంగా తెలంగాణ రాష్ట్రంలో ఎలక్ట్రిసిటీ అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన అధికారికంగా ప్రకటించారు. గతంలో వైద్యారోగ్య శాఖలో 108 అంబులెన్స్ సేవలు విజయవంతంగా తీసుకొచ్చిన తరహాలోనే, ఇప్పుడు విద్యుత్ అత్యవసర సమస్యల కోసం ట్రాన్స్‌ఫార్మర్లు, నిచ్చెనలు, వైర్లతో పాటు నిపుణులైన ఇంజనీర్లు నిరంతరం అందుబాటులో ఉండేలా ఈ ప్రత్యేక వాహనాలను రంగంలోకి దించామని తెలిపారు. వినియోగదారులు ఉచిత టోల్ ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేయగానే, కృత్రిమ మేధస్సు సాంకేతికత ద్వారా సమాచారాన్ని ఆటోమేటిక్‌గా క్షణాల్లో స్వీకరించి అంబులెన్స్ సిబ్బందికి చేరవేస్తారని ఆయన వివరించారు. ఈ అత్యాధునిక మెసేజ్ ఆధారంగా ఎలక్ట్రిసిటీ అంబులెన్స్ నిమిషాల వ్యవధిలోనే నేరుగా ఘటనా స్థలానికి చేరుకుని తక్షణమే సమస్యను పరిష్కరిస్తుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. విద్యుత్ వ్యవస్థకు అసలైన మూలస్తంభాలైన లైన్‌మెన్లు, ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ పూర్తి కట్టుబడి ఉంటుందని ఈ




సందర్భంగా ఆయన తీవ్రంగా ఉద్ఘాటించారు. విధి నిర్వహణలో ఉన్న సమయంలో అనుకోకుండా ప్రమాదం జరిగి సిబ్బంది మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థికంగా ఎంతో ఆసరాగా ఉండేందుకు ఏకంగా రూ. 1.20 కోట్లు బీమా సౌకర్యాన్ని కల్పించామని సంతోషంగా తెలిపారు. అలాగే లైన్ క్లియరెన్స్ సమయంలో జరగరాని ప్రమాదాలను సమర్థవంతంగా అరికట్టేందుకు అవసరమైన సేఫ్టీ కిట్లు, నాణ్యమైన యూనిఫారాలను సిబ్బందికి అందించినట్లు ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని, కార్మికుల సంక్షేమమే తమ ధ్యేయమని ఆయన పునరుద్ఘాటించారు. మరోవైపు గృహజ్యోతి పథకం ద్వారా రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుతున్న యాభై మూడు లక్షల కుటుంబాల బిల్ల మొత్తాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ నేరుగా డిస్కం కంపెనీలకు ప్రత్యామ్నాయంగా చెల్లిస్తోందని ఆయన తెలిపారు. దీనికితోడు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న ముప్పై లక్షల వ్యవసాయ పంప్‌సెట్లకు ప్రతిఏటా అయ్యే రూ. 14,000 కోట్ల భారీ సబ్సిడీ నిధులను కూడా ఆర్థిక శాఖ ఎటువంటి జాప్యం లేకుండా నేరుగా డిస్కంలకు విడుదల చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి నిరుపేద కుటుంబానికి నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, దీనికోసం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు.

# తెలంగాణలో జనసేన దూకుడు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర రాజకీయ యవనికపై జనసేన పార్టీ తన ప్రభావం చూపాలని గట్టి పట్టుదలతో ముందుకు సాగుతోంది. రాబోయే కాలంలో జరగనున్న జెడ్పీటీసీ అలాగే ఎంపీటీసీ మరియు మున్సిపల్ కార్పొరేషన్ వంటి కీలకమైన స్థానిక సంస్థల ఎన్నికలను ఎంతో వ్యూహాత్మకంగా లక్ష్యంగా చేసుకుంది. ఇందులో భాగంగానే పార్టీ రాష్ట్ర నాయకత్వం ఒక సరికొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ సంస్థాగత బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సాధారణ కార్యకర్తలతో ప్రత్యక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. స్థానిక ప్రజాసమస్యలపై విస్తృతంగా సమీక్షలు జరపాలని భావిస్తున్నారు. ప్రజలకు మరింత చేరువ కావడానికి ఈ ప్రణాళిక ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ప్రత్యేక పర్యటనల షెడ్యూల్‌ను జనసేన పార్టీ ఇప్పటికే అధికారికంగా విడుదల చేసింది. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో మొదటి విడత సమావేశం ఇప్పటికే ఎంతో విజయవంతంగా ముగిసింది. మిగిలిన పదమూడు పార్లమెంట్ నియోజకవర్గాల పర్యటనలు అన్నీ పూర్తి చేసిన తర్వాత, చివరి విడతగా జీహెచ్‌ఎంసీ పరిధిలోని మూడు పార్లమెంట్ నియోజకవర్గాల్లో ప్రత్యేక పర్యటనలు ఉంటాయని పార్టీ వర్గాలు స్పష్టం చేశాయి. ఉమ్మడి జిల్లాల వారీగా ఈ సమావేశాలు సాగనున్నాయి. ప్రతి నియోజకవర్గంలోనూ స్థానిక నాయకులతో ప్రత్యేకంగా మంతనాలు జరుపుతారు. పార్టీ కేడర్‌లో మనోధైర్యం నింపేలా ఈ కార్యక్రమాలను రూపకల్పన చేశారు. భవిష్యత్తు రాజకీయ వ్యూహాలపై దిశానిర్దేశం చేస్తారు. ఈ విస్తృత పర్యటనల షెడ్యూల్ జూలై ఇరవై ఐదు శనివారం రోజున చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంతో లాంఛనంగా ప్రారంభం కానుంది. ఆ తర్వాత ఆగస్టు మొదటి తేదీ శనివారం రోజున మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో భారీ సమావేశం జరుగుతుంది. ఆగస్టు ఎనిమిది శనివారం ఉదయం పూట ఆదిలాబాద్‌లోనూ, అదే రోజు సాయంత్రం నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో పర్యటనలు ఉంటాయి. ఆగస్టు తొమ్మిది ఆదివారం నాడు ఉదయం కరీంనగర్‌లోనూ, సాయంత్రం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో సమావేశాలు నిర్వహిస్తారు. ఈ పర్యటనలన్నీ అత్యంత పకడ్బందీగా సాగేలా ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిపై నివేదికలు తయారు చేస్తారు. ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తులను ప్రత్యేకంగా నమోదు చేసుకుంటారు. పర్యటనల తదుపరి విడతలో భాగంగా ఆగస్టు పదహారు ఆదివారం ఉదయం మెదక్‌లోనూ, సాయంత్రం జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో నాయకత్వం పర్యటిస్తుంది. అనంతరం ఆగస్టు ఇరవై రెండు శనివారం నాడు ఉదయం నల్గొండలో



నూ, సాయంత్రం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాల సమావేశాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. ఆగస్టు ఇరవై మూడు ఆదివారం రోజున ఉదయం వరంగల్‌లోనూ, సాయంత్రం మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో పర్యటిస్తారు. చివరగా ఆగస్టు ఇరవై తొమ్మిది శనివారం రోజున నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పర్యటనతో ఈ విడత షెడ్యూల్ పూర్తిగా ముగుస్తుంది. ప్రతి నియోజకవర్గంలోనూ పార్టీ బలాబలాలను అంచనా వేస్తారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చిస్తారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని పోయేలా ఈ పర్యటనల షెడ్యూల్ రూపొందించారు. గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈసారి మరింత పకడ్బందీగా అడుగులు వేస్తున్నారు. కార్యకర్తల్లో ఉత్సాహం నింపేలా అగ్రనేతల ప్రసంగాలు ఉంటాయి. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించడానికి తగిన సలహాలు సూచనలు అందిస్తారు. ప్రతి నాయకుడు ప్రజల సమస్యలపై పోరాడాలని పిలుపునిస్తారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో జనసేన పార్టీ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేస్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటడమే లక్ష్యంగా ప్రణాళికలు రచిస్తున్నారు. కార్యకర్తల కష్టమే పార్టీకి అసలైన బలమని నాయకులు నమ్ముతున్నారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలు తెలంగాణ రాష్ట్రంలో పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతాయని జనసేన వర్గాలు గట్టిగా భావిస్తున్నాయి. ప్రతి ఒక్కరూ సైనికులా పని చేయాలని కోరుతున్నారు. పార్టీ సిద్ధాంతాలను ఇంటింటికి చేరవేయడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. ప్రజల ఆశీస్సులతో జనసేన పార్టీ తెలంగాణలో బలమైన శక్తిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ పర్యటనల విజయవంతం కోసం రాష్ట్ర కమిటీ ప్రత్యేకంగా బాధ్యతలు కేటాయించింది. అన్ని విభాగాల సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేస్తామని ప్రకటనలో తెలిపారు. ఎన్నికల శంఖారావాన్ని పూరించడానికి ఈ ప్రణాళిక దోహదపడుతుంది.

# జంతర్‌మంతర్‌లో అందరూ యాంటీ నేషనల్సే!

**మొదటిపేజీ తరువాయి**

కుట్రలు పన్నుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ అలాగే అరవింద్ కేజ్రీవాల్ లాంటి బాధ్యతారహితమైన నేతలు ఎప్పుడూ దేశాన్ని విడగొట్టేటటువంటి మాటలే మాట్లాడుతున్నారని రామచందర్ రావు విమర్శించారు. గతంలో మనం తుక్‌డే తుక్‌డే గ్యాంగ్‌ను చూశామని, ఇప్పుడు అదే తుక్‌డే గ్యాంగ్ సరికొత్త పేరు సీజేపీతో ప్రజల ముందుకు వచ్చిందని ఆయన ఎత్తిచూపారు. నీట్ పరీక్ష రాసిన నిజమైన విద్యార్థులు ఎవరూ ఆ జంతర్ మంతర్ ధర్నాలో లేరని, అక్కడ నిరసన చేపట్టిన వారిలో సగం మందికి అసలు నీట్ అంటే ఏమిటో కూడా తెలియదని ఆయన ఎద్దేవా చేశారు. మొత్తం యాంటీ సోషల్ అలాగే యాంటీ నేషనల్ ఎలిమెంట్స్‌ను ఏకం చేసి దేశంలో కులాల వారీగా మతాల వారీగా విభజన రాజకీయాలు చేసే కుట్రకు కాంగ్రెస్ పార్టీ తెరలేపిందని ఆయన ఆరోపించారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో సభ లోపల ప్రజా సమస్యలపై మాట్లాడకుండా ప్రధాని నివాసం వద్ద ధర్నా చేయడం పూర్తిగా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు. నీట్ అంశంపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో చర్చకు పూర్తిగా సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రతిపక్షాలు ఎందుకు చర్చకు రావడం లేదని ఆయన సూటిగా నిలదీశారు. ప్రతిపక్షాల వద్ద ఎలాంటి సరైన మెటీరియల్, ఆధారాలు లేవు కాబట్టే వారు సభలో చర్చకు రావడం లేదని ఆయన విమర్శించారు. వారి మెదడులో దేశం గురించి ఆలోచించడానికి ఏమీ లేకపోవడం వల్లే వారు రోడ్ల మీద పడి ఇలాంటి సిగ్గుమాలిన డ్రామాలు ఆడుతున్నారని రాహుల్ గాంధీపై రామచందర్ రావు తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. సీజేపీ నిర్వహించిన ఆ కార్యక్రమంలో దేశ వ్యతిరేక నినాదాలు స్పష్టంగా వినిపించాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఏకంగా ఆర్టికల్ 370ని మళ్లీ దేశంలో ప్రవేశపెట్టాలని కొందరు అరాచక శక్తులు బహిరంగంగా డిమాండ్ చేశారని ఆయన తెలిపారు. పొరుగు దేశాలైన చైనాకు అలాగే పాకిస్తాన్‌కు అనుకూలంగా మద్దతు తెలిపే వ్యక్తు



లు కూడా ఆ సభలో ప్రత్యక్షమయ్యారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. గతంలో అన్నా హజారేను తమ రాజకీయ స్వార్థం కోసం ముందు పెట్టే ప్రయత్నం చేసిన ఈ కాంగ్రెస్ పార్టీ వర్గాలు, ఇప్పుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను రంగంలోకి తీసుకొచ్చాయని రామచందర్ రావు వివరించారు. ఆయన తండ్రి కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే అని, ఈ నాయకుడు దేశానికి వ్యతిరేకంగా అనేకమార్లు మాట్లాడారని ఆయన గుర్తుచేశారు. పాకిస్తాన్ అలాగే చైనా దేశాల విధానాలకు ఆయన బహిరంగంగా మద్దతు పలికారని ఆయన పేర్కొన్నారు. సీజేపీ సంస్థ చేపడుతున్న అన్ని కార్యకలాపాలకు తాము పూర్తిగా మద్దతు పలుకుతున్నట్లుగా ఆయన స్వయంగా లేఖ రాశారని రామచందర్ రావు మీడియా ముందు బహిర్గతం చేశారు. దేశ వ్యతిరేక శక్తుల కార్యకలాపాలకు రాహుల్ గాంధీ నిత్యం వెన్నుదొడ్డుగా నిలుస్తున్నారని ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీకి కనీస రాజకీయ పరిజ్ఞానం లేదంటే, మన రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా అలాంటి బుద్ధి లేని వ్యక్తులకే మద్దతు ఇస్తున్నారని ఆయన విమర్శించారు. దేశానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న విదేశీ శక్తుల చేతిలో ఇవన్నీ కీలుబొమ్మలుగా మారుతున్నాయని రామచందర్ రావు విశ్లేషించారు. ప్రధాని నివాసం ఎదుట జరిగిన ఈ నిరసన కార్యక్రమం అంతా ఒక పెద్ద రాజకీయ డ్రామా అని ఆయన అభివర్ణించారు. బంగ్లాదేశ్ అలాగే నేపాల్ దేశాలలో జరిగినట్లుగానే ఢిల్లీలో కూడా అల్లర్లను సృష్టించి ప్రభుత్వాలను పడగొట్టేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. దేశంలోని యువకులు, విద్యార్థులు ఎల్లప్పుడూ మాతృభూమి కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉంటారు తప్ప ఇలాంటి విదేశీ తొత్తుల ప్రలోభాలకు ఎప్పటికీ లొంగరని ఆయన స్పష్టం చేశారు. విదేశాల నుంచి అక్రమంగా కోట్లాది రూపాయల నిధులను తెచ్చి మన దేశంలో అంతర్గత విధ్వంసాన్ని సృష్టించడానికి ఈ దుష్ట శక్తులు తీవ్రంగా పని చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ శక్తుల మాయలో పూర్తిగా చిక్కుకున్న రాహుల్ గాంధీ లాంటి నాయకులు వారి చేతిలో విదేశీ ఏజెంట్లుగా మారి దేశాన్ని ముక్కలు ముక్కలుగా విడగొట్టే ప్రమాదకరమైన కుట్రలకు పాల్పడుతున్నారని రామచందర్ రావు ఆరోపించారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి దేశద్రోహ శక్తుల ఆటలు సాగనివ్వబోమని ఆయన స్పష్టం చేశారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ఈ విధ్వంసకర రాజకీయాలకు ప్రజలే స్వయంగా చరమగీతం పాడుతారని ఆయన గట్టిగా హెచ్చరించారు. దేశ సమగ్రతను దెబ్బతీసే ఏ ఒక్కరిని కూడా బీజేపీ ప్రభుత్వం ఉపేక్షించదని ఆయన తేల్చిచెప్పారు. దేశ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఇలాంటి దేశ వ్యతిరేక శక్తుల కుట్రలను ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి నినాదాలు చేశారు.

## వేగం అదుపు తప్పి లారీని ఢీకొట్టిన కారు

**యువకుడు మృతి**

**రాజేంద్రనగర్, విశాల భారతి :** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ఒక యువకుడు మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆర్.బి నగర్‌కు చెందిన ఎస్. అజయ్ కుమార్ (31) అనే వ్యక్తి ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన జూలై 21 రాత్రి నుంచి జూలై 22 తెల్లవారుజామున మధ్య జరిగింది. అజయ్ కుమార్ తన స్నేహితుడు కేతవత్ ప్రసన్న కుమార్ @ చరణ్ (29) తో కలిసి గూడూరు గ్రామంలో జరిగిన బర్త్‌డే వేడుకలకు వెళ్లి తిరిగి శంషాబాద్ వైపు కారులో బయలు దేరారు. ఈ క్రమంలో జూలై 22 ఉదయం సుమారు 5:10 గంటల సమయంలో ఎన్‌హెచ్-44 రోడ్డుపై ఘన్సీమియగూడ గ్రామ పరిధిలోని అమిటీ పార్క్ సమీపంలోకి రాగానే, ప్రసన్న కుమార్ నడుపుతున్న స్విఫ్ట్ కారు (AP29BP0081) అతివేగం, నిర్లక్ష్యంగా నడపడంతో అదుపు తప్పి ముందున్న లారీ (TN30BK 7830) ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అజయ్ కుమార్ తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందగా, డ్రైవర్ ప్రసన్న కుమార్‌కు కూడా తీవ్ర గాయాలు కావడంతో తొండుపల్లిలోని లిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయంపై మృతుడి తల్లి ఎస్. పద్మావతి ఫిర్యాదు చేయగా, శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**– ఇన్‌స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి, పి.ఎస్ శంషాబాద్**

# ఎగ్జామ్ పేపర్లను అమ్మిన వారిని జైల్లో పెట్టాలి

**మొదటిపేజీ తరువాయి**

వేలాది మంది కార్యకర్తలతో కలిసి ఆయన కాలినడకన ర్యాలీగా తరలివెళ్లారు. దారి పొడవునా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ముందుకు సాగారు. కొడంగల్ చౌరస్తాలో ఉన్న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి చేరుకుని సీఎం రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలో స్థానిక నాయకులు అలాగే ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావం ప్రకటించారు. అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బీజేపీ అధికారంలో కొనసాగుతున్న రాష్ట్రాల్లో విద్యా వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని ఆయన తీవ్ర ఆరోపణలు గుప్పించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత కొరవడిందని ప్రశ్నాపత్రాలను బహిరంగంగా అమ్ముకుంటున్నారని మండిపడ్డారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన మేధావులైన విద్యార్థుల జీవితాలతో కొందరు స్వార్థపరులు క్రూరంగా ఆటలాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువత పడుతున్న వేదనను కేంద్ర పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన నిలదీశారు. ఇలాంటి దుర్మార్గపు చర్యలను దేశంలోని ఏ ఒక్కరు కూడా క్షమించబోరని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వాల వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కేంద్రంలోని పెద్దలు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ ప్రశ్నపత్రా




లను పల్లీబఠానీల మాదిరిగా కోట్ల రూపాయలకు విక్రయించారని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద మధ్యతరగతి విద్యార్థులు ఎన్నో సంవత్సరాలు కష్టపడి చదివి పరీక్షలు రాస్తే వారి కష్టాన్ని కొద్దిమంది అక్రమార్కులు నీళ్లపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ సీట్ల కేటాయింపులో జరిగిన ఈ భారీ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారినప్పటికీ కేంద్ర మంత్రులు సిగ్గులేకుండా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ అక్రమాల వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరనేది బయటకు తీయాలని ఆయన కోరారు. దోషులను కఠినంగా శిక్షించకపోతే భవిష్యత్తులో దేశవ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ అక్రమాలు జరిగినప్పటికీ నైతిక బాధ్యత వహించాల్సిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవిలో కొనసాగే నైతిక హక్కు కోల్పోయారని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా ఆందోళనలను తీవ్రతను పరిగణనలోకి తీసుకుని వెంటనే ధర్మేంద్ర ప్రధాన్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థను కాపాడటంలో విఫలమైన మంత్రికి పదవిలో కొనసాగే అర్హత లేదని ఆయన పునరుద్ఘాటించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే కేంద్రంలోని పెద్దలు విద్యా రంగాన్ని భ్రష్టుపట్టిస్తున్నారని ఆరోపించారు. దేశంలోని యువత భవిష్యత్తును కాపాడేందుకు రాజకీయ పార్టీలకతీతంగా దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయని ఆయన తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదనను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా అర్థం చేసుకోవాలని ఆయన హితవు పలికారు. నీట్ ప్రశ్నపత్రాలు లీక్ చేసి అమ్ముకున్న వారిని వెంటనే గుర్తించి కఠినంగా అరెస్టు చేసి జైల్లో పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. తప్పు చేసిన వాళ్ల ఎంతటివారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కుంభకోణంలో ప్రమేయం ఉన్న పెద్ద తలకాయల పేర్లను బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. విచారణ పేరుతో కాలయాపన చేయకుండా బాధ్యులపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ప్రశ్నాపత్రాల లీకేజీ వల్ల నష్టపోయిన ప్రతి విద్యార్థికి న్యాయం జరిగే వరకు తాము విశ్రమించేది లేదని ఆయన తేల్చిచెప్పారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. బాధితులకు అండగా నిలవడమే తమ ప్రధాన ధ్యేయమని ఆయన ఉద్ఘాటించారు. రాహుల్ గాంధీ అలాగే ప్రియాంక గాంధీలపై అక్రమ కేసులు బనాయించి గొంతు నొక్కాలని చూస్తే కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోవని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. నియంతృత్వ పోకడలకు పోతున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలే త్వరలో తగిన బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే పోరాటంలో ప్రాణాలనైనా సర్పణ చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా కేంద్ర పాలకులు అహంకార ధోరణి వీడి నీట్ అక్రమాలపై బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్యకర్తకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తు కార్యాచరణను త్వరలోనే పార్టీ అధిష్టానం ప్రకటిస్తుందని ఆయన మీడియా ముఖంగా వెల్లడించారు.

## ఉప సర్పంచ్ గా ఎన్నికైన మార్గం అంకయ్య యాదవ్ నీ సన్మానించిన నాగ సీతారాములు

**పాల్వంచ విశాల భారతి:** పాల్వంచ మండలంలోని పాండురంగాపురం మార్గంలో ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాండురంగాపురం మార్గం ఉపసర్పంచ్ అంకయ్యతో పాటు బీసీ సంఘం మండల అధ్యక్షులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు మర్యాదపూర్వకంగా కలిసి స్థానిక సమస్యలు, గ్రామాభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల అమలు, రాబోయే అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం కార్పొరేటర్ దంతమైనరేష్ యాదవ్, గుండాల నాగరాజు, ఆడెపు చిన్న వెంకటరామయ్య, గోవిందు, పాల్వంచ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నాయకులు గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సంక్షేమం కోసం పనిచేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగగా, నాయకులకు స్థానికులు ఘన స్వాగతం పలికి తమ సమస్యలను వివరించారు.

# సీసీఐపై వైఖరేంటో చెప్పాలి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కర్మాగారం పునరుద్ధరణపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే స్పష్టమైన వైఖరిని వెల్లడించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు. సీసీఐ భవిష్యత్తుపై ప్రజల్లో తీవ్రంగా నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాలని కోరారు. ఇదే అంశానికి సంబంధించి ముఖ్యమంత్రికి ఆయన ఒక బహిరంగ లేఖ రాశారు. సీసీఐ పునరుద్ధరణ అనేది కేవలం ఒక సాధారణ కర్మాగారానికి సంబంధించిన అంశం కాదని చేశారు. ఆదిలాబాద్ జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి ఇది ఎంతో కీలకం అని తెలిపారు. వేలాది మంది నిరుద్యోగుల ఉపాధి అవకాశాలతో పాటు తెలంగాణ ఆర్థిక ప్రయోజనాలతో ముడిపడిన అత్యంత కీలకమైన అంశమని ఆయన గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో కూడా సీసీఐ పునరుద్ధరణ ప్రధాన డిమాండ్లలో ఒకటిగా నిలిచిందని తెలిపారు. ఆదిలాబాద్‌లోని సీసీఐ కర్మాగారం మూతపడి పదేళ్లు దాటినా నేటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు అలాగే స్థానిక ప్రజలు నిరంతరం పోరాటాలు సాగిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనూ కేంద్ర ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తులు చేశామని లేఖలో గుర్తు చేశారు. కర్మాగారం పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెండు వందల యాభై కోట్ల రూపాయల భారీ పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు గతంలో ప్రకటించామని తెలిపారు. అయితే కేంద్ర ప్రభుత్వం సీసీఐ పునరుద్ధరణకు బదులుగా కొత్త పరిశ్రమలకు భూములు కేటాయించే ప్రతిపాదన చేసినట్లు వార్తలు రావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని హెచ్చరించారు. సీసీఐకి చెందిన అత్యంత విలువైన భూములు అలాగే ఆస్తులను ఇతర అవసరాలకు మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు ప్రజల్లో బలంగా వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.



సీసీఐలో కేంద్ర ప్రభుత్వానికి నలభై తొమ్మిది శాతం వాటా ఉందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి యాభై ఒకటి శాతం వాటా ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు. కేంద్ర అలాగే రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఏర్పడిన ఈ సంస్థ పునరుద్ధరణ బాధ్యత నుంచి తప్పుకోవడం ఏమాత్రం సరికాదని హితవు పలికారు. కర్మాగారం మళ్లీ వినియోగంలోకి వస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. సీసీఐ పునరుద్ధరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రజలకు అత్యంత స్పష్టంగా వివరించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ సీసీఐ పునరుద్ధరణపై ప్రభుత్వ అధికారిక వైఖరి ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వివిధ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయం ఏమిటని నిలదీశారు. రెండు వందల యాభై కోట్ల రూపాయల భారీ పెట్టుబడితో కర్మాగారాన్ని పునరుద్ధరించేందుకు ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం సిద్ధంగా ఉందా అని అడిగారు. సీసీఐకి చెందిన భూములను ఇతర అవసరాలకు వినియోగించే ప్రతిపాదనను ఈ ప్రభుత్వం సమర్థిస్తుందా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చి సీసీఐని తిరిగి ప్రారంభించే చర్యలు తీసుకుంటారా అని నిలదీశారు. ఆదిలాబాద్ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చేందుకు ఈ ప్రభుత్వం ఏ రకమైన కార్యాచరణ చేపట్టనుంది అనే ఆరు కీలక ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీసీఐ పునరుద్ధరణపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని లేఖలో కోరారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ కర్మాగారాన్ని పునఃప్రారంభించే దిశగా సత్వర చర్యలు తీసుకోవాలని కేటీఆర్ సూచించారు. ఆదిలాబాద్ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని లేఖలో డిమాండ్ చేశారు. గత పదేళ్లుగా ఈ కర్మాగారం మూతపడి ఉండటం వల్ల స్థానిక ఆర్థిక పరిస్థితి పూర్తిగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని గుర్తు చేశారు. అటువంటి కీలకమైన పరిశ్రమను వదిలేసి వేరే ప్రత్యామ్నాయాలు చూడటం తప్పు అని పేర్కొన్నారు. స్థానిక ప్రజల ఆశలను వమ్ము చేసే విధంగా ప్రభుత్వం వ్యవహరించకూడదని హితవు పలికారు. ప్రజాప్రతినిధులు అలాగే నాయకులు అందరూ ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసిరావాలని పిలుపునిచ్చారు. సీసీఐ సాధన కోసం ఉద్యమించిన వారి ఆశయాలను సాధించే వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం సాగిస్తుందని మరోసారి తేల్చిచెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత స్థానిక పరిశ్రమల పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి పెట్టామని కేటీఆర్ పునరుద్ఘాటించారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం మాత్రం పాత పరిశ్రమల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన నాయకులు ఈ విషయంలో మౌనం వీడాలని డిమాండ్ చేశారు. సీసీఐ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను గమనించి అయినా ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పిన మాటలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సీసీఐ పునరుద్ధరణ జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున సంపూర్ణ పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు. కార్మికులకు అండగా నిలవడంలో ఎటువంటి వెనుకంజ వేసేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ స్పందనను బట్టి భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని కేటీఆర్ తన లేఖ ద్వారా హెచ్చరించారు. ఈ విషయాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించాలని కేటీఆర్ పునరుద్ఘాటించారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సీసీఐని తెరిపించే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉందా అని సవాల్ విసిరారు. లేనిపక్షంలో ప్రజలే తగిన సమయంలో తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పి మోసం చేయడం సరికాదని అన్నారు. కార్మికుల కన్నీళ్లను తుడిచే బాధ్యత పాలకులపై ఉందని గుర్తు చేశారు. సీసీఐ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే కుట్రలను సహించేది లేదని తేల్చిచెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి సీసీఐ పునరుద్ధరణ కోసం కేంద్రంతో చర్చలు జరపాలని కోరారు. లేఖలో లేవనెత్తిన ఆరు ప్రశ్నలకు పారదర్శకంగా సమాధానాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా తమ పోరాటం సాగుతుందని కేటీఆర్ తన లేఖలో ముగించారు.

## విధులకు అడ్డుపడ్డారని కేసు నమోదు

**ట్రాఫిక్ కానిస్టేబుల్ ఫిర్యాదుతో డాక్టర్, కుమారుడిపై చందానగర్ పోలీసుల కేసు**

**సైబరాబాద్ విశాల భారతి :** ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో ట్రాఫిక్ విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలపై డాక్టర్ శరత్ బాబు, ఆయన కుమారుడిపై చందానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ట్రాఫిక్ కానిస్టేబుల్ సంతోష్ కుమార్ కొల్లూర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఫిర్యాదు ప్రకారం, ఇటీవల కురిసిన వర్షాలతో ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో రోడ్డుపై భారీగా నీరు నిలిచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ట్రాఫిక్‌ను సాధారణ స్థితికి తీసుకురావడానికి విధుల్లో ఉన్న కానిస్టేబుల్, హైడ్రా సిబ్బంది సహాయంతో ఫుట్‌పాత్ వద్ద ఉన్న మట్టిని తొలగించి నిల్వ నీటిని పక్కనే ఉన్న ఖాళీ స్థలంలోకి మళ్లించే చర్యలు చేపట్టారు.ఈ సమయంలో ఆ స్థల యజమాని డాక్టర్ శరత్ బాబు, ఆయన కుమారుడు అక్కడికి చేరుకుని నీటిని తమ స్థలంలోకి మళ్లించడాన్ని అడ్డుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా రోడ్డుపై నిలిచిన



నీరు వెళ్లకుండా మట్టి వేసి అడ్డంకులు సృష్టించడంతో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమైందని కానిస్టేబుల్ ఆరోపించారు.మరోసారి నిల్వ నీటిని తొలగించే ప్రయత్నం చేసిన సమయంలో కూడా డాక్టర్ శరత్ బాబు వచ్చి విధి నిర్వహణను అడ్డుకున్నారని, హైడ్రా సిబ్బందిని సైతం పని చేయనీయలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అధికారిక విధులకు నిరంతరం ఆటంకం కలిగించారని ఆరోపించారు.ఈ ఫిర్యాదు ఆధారంగా చందానగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.


## ప్రతి గ్రామంలో వర్షపు నీటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**విశాల భారతి ఇబ్రహీంపట్నం :** ఎల్ ని నో ప్రభావం వల్ల ఏర్పడే వర్షా బావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని యాచారం మండలం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో రాధా రాణి సమక్షంలో బుధవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో రాధా రాణి, ఏవో రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఇప్పుడున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రైతులు తక్కువ నీటితో సాగు చేసే పంటలను ఎంచుకోవాలని అన్నారు. పంటల సాగులో శాస్త్రీయ విధానాన్ని అనుసరించాలని, ప్రతి గ్రామంలో వాన నీటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతు



న్న జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, రైతుకు నీటి కుంట, ఊరికి ఊట కుంట బోర్ వెల్ రీఛార్జ్ నిర్మాణాలు గ్రామాల వారిగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాలలో గుంతలు త్రవ్వి మొక్కలు నాటాలని వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శివశంకర్ ఏఈ, ఎంపీఓ శ్రీలత, ఏపీఎం రవీందర్, ఏపీవో లింగయ్య ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.400 కోట్ల అవినీతి ముత్యం



**మొదటిపేజీ తరువాయి**

సంపద కూడబెట్టడం ప్రజలను సైతం విస్మయానికి గురిచేసింది. ఈ తనిఖీల్లో వెలుగు చూసిన కోట్ రూపాయల విలువైన ఆస్తుల వివరాలు చూసి అధికారులే నివ్వెరపోవాల్సి వచ్చింది. ప్రజాధనాన్ని దోచుకుంటూ విలాసవంతమైన జీవితం గడుపుతున్న అధికారుల గుండెల్లో ఈ ఉదంతం తీవ్రమైన రైళ్లు వణికిస్తోంది. అవినీతి అధికారులకు ఈ ఘటన ఒక పెద్ద హెచ్చరికలా నిలుస్తోందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ప్రస్తుతం ఖైరతాబాద్‌లోని రెడ్ కో సంస్థలో డిప్యుటేషన్‌పై బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఈ అధికారి కార్యకలాపాలపై చాలా కాలంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అత్యంత కీలకమైన పదవులలో కొనసాగుతూ తన అధికార పరిధిని దుర్వినియోగం చేస్తూ అందినకాడికి కూడబెట్టడమే ధ్యేయంగా ముందుకు సాగారు. ఏకకాలంలో రంగంలోకి దిగిన ఎనిమిది ప్రత్యేక బృందాలు కేవలం ప్రధాన నివాసాలపై మాత్రమే కాకుండా బంధువులు, సన్నిహితుల ఇళ్లపై కూడా దృష్టి సారించాయి. ఒక్కో బృందం అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ ఎంతో గోప్యంగా ఈ సోదాల పర్వాన్ని సుదీర్ఘంగా కొనసాగించడం గమనార్హం. పత్రాలు, డిజిటల్ రికార్డులు, లాకర్ల తాళాలు స్వాధీనం చేసుకునే క్రమంలో నిపుణుల సేవలను కూడా వినియోగించుకున్నారు. ఈ దాడుల సమయంలో లభించిన డాక్యుమెంట్ల ఆధారంగా మరికొన్ని బినామీ పేర్లతో ఉన్న ఆస్తులు బయటపడే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన నాటి నుంచి ఇప్పటివరకు ఆయన సమకూర్చిన చర, స్థిర ఆస్తుల చిట్టాను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. చట్టసభలను, నిబంధనలను ఏ విధంగా తుంగలో తొక్కారో ఈ దాడుల ద్వారా పూసగుచ్చినట్లు స్పష్టమైంది. అధికారి కుటుంబ సభ్యుల పేరిట భారీగా పోగైన స్థిరాస్తుల జాబితా చూస్తే ఎవరికైనా కళ్లు తిరగడం ఖాయం అనిపించక మానదు. శేరిలింగంపల్లి పరిధిలోని ఖానామెట్ గుట్టల బేగంపేట ప్రాంతంలో అత్యంత ఖరీదైన ప్రదేశంలో నిర్మించిన భారీ జీ+5 కమర్షియల్ భవనం అందరి దృష్టిని ఆకర్షించింది. కూకట్‌పల్లి ప్రాంతంలో ఏకంగా పది అత్యాధునిక అపార్ట్‌మెంట్లు కలిగి ఉండటం ఆయన అక్రమ సంపాదనకు సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. ఆయన సతీమణి పేరిట నిర్మాణ దశలో ఉన్న మరో పది ఫ్లాట్లతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలలో విలాసవంతమైన రెసిడెన్షియల్ సముదాయాలు వెలుగుచూశాయి. మూసాపేట అలాగే శేరిలింగంపల్లి పరిసర ప్రాంతాలలో మరో నాలుగు లగ్జరీ ఫ్లాట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించి వాటికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇన్ని ఆస్తులు కేవలం ఒకే ఒక్క ఇంజినీరింగ్ అధికారి సంపాదించగలగడం ఆయన అవినీతి స్థాయి ఏపాటిదో స్పష్టం చేస్తోంది. సామాన్య ప్రజలు సొంత ఇల్లు కట్టుకోవడానికి జీవితకాలం శ్రమిస్తే ఈ అధికారులు మాత్రం క్షణాల వ్యవధిలో కోట్లు విలువ చేసే భవనాలను ఎలా కడుతున్నారనే ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది. ఇళ్లలో జరిపిన సోదాల సమయంలో బయటపడిన నగదు అలాగే ఆభరణాల విలువ ఊహకందనంత స్థాయిలో ఉన్నట్లు సమాచారం వెలువడింది. సోదాలు జరుగుతున్న సమయంలో ఇంటి అల్మారాలలో పెద్ద ఎత్తున కరెన్సీ నోట్ల కట్టలు దర్శనమివ్వడంతో అధికారులు లెక్కింపు యంత్రాలను రంగంలోకి దించాల్సి వచ్చింది. వీటితో పాటు కిలోల కొద్దీ బంగారు ఆభరణాలు, మార్కెట్లో అత్యంత విలువైన డైమండ్ జువెల్లరీ భారీ సంఖ్యలో లభ్యమైనట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. కేవలం నగదు, బంగారం మాత్రమే కాకుండా ఎలాంటి అనుమతులు లేకుండా ఇంట్లో భద్రపరిచిన విదేశీ మద్యం సీసాలు సైతం పెద్ద సంఖ్యలో పట్టుబడ్డాయి. విదేశాల నుంచి అక్రమంగా రప్పించిన ఖరీదైన ఫారిన్ లిక్కర్ బాటిళ్లను ఇంట్లో నిల్వ ఉంచడం ఎక్సైజ్ నిబంధనల ప్రకారం చట్టరీత్యా నేరం కిందకు వస్తుంది. ఇక ఆయన నిత్యం తిరిగే వాహనాల విషయానికి వస్తే కియా, మహీంద్రా అలాగే బాలెనో కార్లను అధికారులు తక్షణమే సీజ్ చేశారు. ఈ విలాసవంతమైన వస్తువులు, వాహనాల రాశిని చూసి అవినీతి ఏ స్థాయిలో వేళ్లూనుకుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇంత పెద్ద ఎత్తున పోగైన ఆస్తుల ప్రభుత్వ మార్కెట్ విలువను బేరీజు వేస్తే దాదాపు రూ.400 కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. కేవలం రిజిస్ట్రేషన్ విలువ లెక్కల ప్రకారమే ఇంత భారీ మొత్తం ఉంటే బహిరంగ మార్కెట్లో దీని విలువ ఇంకా అనేక రెట్లు ఎక్కువగా ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగ వేతనం ద్వారా ఇటువంటి కోట్లాది రూపాయల సామ్రాజ్యాన్ని నిర్మించడం ఎవరికైనా అసాధ్యమైన విషయమనేది అందరికీ తెలిసిందే. తనకున్న పలుకుబడిని ఉపయోగించి అక్రమ మార్గాల్లో టెండర్లు కేటాయించడం ద్వారా ఈ సంపదను సమకూర్చుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఉదంతంపై మరింత లోతుగా దర్యాప్తు జరిపితే మరిన్ని సంచలన నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఈ అవినీతిపర్వంపై తీవ్రంగా స్పందించి తక్షణమే తదుపరి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అవినీతి అధికారుల భరతం పట్టేందుకు ఏసీబీ చేస్తున్న ఈ తరహా సాహసోపేతమైన దాడులు సమాజంలో ఒక బలమైన సంకేతాన్ని పంపుతున్నాయి. అక్రమాస్తుల కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు త్వరలోనే నిందితుడిని కస్టడీకి తీసుకుని విచారించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. బినామీల పేరిట ఉన్న ఆస్తులపై పూర్తి స్థాయి ఆధారాలు సేకరించి వాటిని జప్తు చేసే దిశగా లీగల్ ప్రక్రియను ముమ్మరం చేశారు. బ్యాంక్ అకౌంట్లు, లాకర్ల వివరాలను సేకరించే నిమిత్తం సంబంధిత బ్యాంకు అధికారులకు కూడా ప్రత్యేకంగా లేఖలు పంపినట్లు సమాచారం. ఈ మొత్తం వ్యవహారంలో ఇంకెవరి ప్రమేయం ఉందనే కోణంలో కూడా లోతైన దర్యాప్తును వేగవంతం చేశారు. ప్రభుత్వ వ్యవస్థలలో పాతుకుపోయిన అవినీతి మూలాలను ఏరిపారేయడానికి ఇటువంటి కఠిన చర్యలు ఎంతో అవసరమని మేధావులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల సొమ్మును దోచుకునే అధికారులకు ఈ ఉదంతం ఒక గుణపాఠం కావాలని ఆశిద్దాం. త్వరలోనే ఈ కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశాలు ఉన్నాయని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఏసీబీ దూకుడుతో అవినీతి తిమింగలాలు ఇప్పుడు ఎటువైపు పారిపోవాలో తెలియక తీవ్ర ఆందోళన చెందుతున్నాయి.

## ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల పాల్వంచలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**పాల్వంచ విశాల భారతి:** ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల, పాల్వంచలో 2026-27 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకుల (గెస్ట్ లెక్చరర్లు) పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ తెలిపారు. ఇంగ్లీష్02, కెమిస్ట్రీ01, ఎకనామిక్స్02, పొలిటికల్ సైన్స్01, తెలుగు01,కంప్యూటర్ సైన్స్ & అప్లికేషన్02, కామర్స్02, బిఏఫ్ ఎస్ ఐ 01,జువాలజీ01, హిస్టరీ01, విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు, అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము అని తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో కనీసం 55% మార్కులతో, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు కనీసం 50% మార్కులతో పీజీ ఉత్తీర్ణులై ఉండాలి. నెట్ /సెట్/ పీహెచ్‌డీ అర్హతలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో బోధన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుంది. దరఖాస్తులను అవసరమైన సర్టిఫికెట్లతో కలిపి జూలై 24 సాయంత్రం 4 గంటలలోపు పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో సమర్పించాలి. ఇంటర్వ్యూలు జూలై 25 ఉదయం 10 గంటలకు కొత్తగూడెంలోని ఎస్.ఆర్. గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తారు అని తెలియ చేశారు.

# అక్రిడిటేషన్‌కు గౌరవం లేదు


**మొదటిపేజీ తరువాయి**

పౌరుల హక్కులను కాపాడాల్సిన పోలీసులే పాత్రికేయుల హక్కులను హరిస్తున్నారు. ఈ ధోరణి సమాజంలో తీవ్ర చర్చకు దారితీస్తోంది. బాధ్యతాయుతమైన విధుల్లో ఉన్న వారిపై జరుగుతున్న దాడులను ఎవరూ ఖండించడం లేదు. పత్రికా రంగం పట్ల పాలకులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తోంది. హైదరాబాద్ నగరంలోని ప్రఖ్యాత బల్కంపేట రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రసిద్ధ ఇంగ్లీష్ దినపత్రిక తెలంగాణ టుడే సీనియర్ ఫోటోగ్రాఫర్ ఆనంద్ ధర్మ పట్ల పోలీసులు అత్యంత దురుసుగా ప్రవర్తించారు. అమ్మవారి దర్శనానికి భారీగా తరలివస్తున్న భక్తుల రద్దీని, పూజా కార్యక్రమాలను చిత్రాల రూపంలో బంధించడానికి ఆయన అక్కడికి వెళ్లారు. వృత్తిగత బాధ్యతలో భాగంగా ఫోటోలు తీస్తున్న సమయంలో పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా విధులకు ఆటంకం కలిగించారు. అసలు అక్కడ ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే పోలీసులు తమ ప్రతాపం చూపించారు. ఒక ప్రతిష్ఠాత్మక పత్రికకు చెందిన అనుభవజ్ఞుడైన ఫోటోగ్రాఫర్ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత హేయంగా ఉంది. ప్రజాక్షేత్రంలో పనిచేసే వారిని గౌరవించాల్సిన విధానం ఇది కాదని తోటి సిబ్బంది వాపోతున్నారు. సమాజానికి సమాచారం అందించే వ్యక్తులపై ఇలాంటి దాడులు పునరావృతం కావడం దారుణమైన విషయం. సదరు ఫోటోగ్రాఫర్ తన విధి నిర్వహణలో భాగంగా ప్రభుత్వంచే అధికారికంగా జారీ చేయబడిన అక్రిడిటేషన్ కార్డును పోలీసులకు చూపించారు. ఇదంతా అధికారిక కవరేజ్ అని, తనను అనుమతించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అయితే అక్కడున్న పోలీసులు ఆ కార్డును కనీసం పరిశీలించలేదు సరికదా దానిని తీవ్రంగా అవమానించారు. ప్రభుత్వ జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డుకు ఇక్కడ ఎలాంటి విలువ లేదని వారు తేల్చి చెప్పారు. నిబంధనల పేరుతో విలేకరులను కట్టడి చేయడమే కాకుండా వారిని అక్కడి నుంచి బలవంతంగా పంపించే ప్రయత్నం చేశారు. మెడపట్టి బయటకు గెంటేసినంత పని చేశారని బాధితుడు కన్నీటిపర్యంతం అయ్యారు. ఒక బాధ్యత గల ప్రభుత్వ ఉద్యోగి చేతిలో నుంచి మీడియా ప్రతినిధికి ఈ స్థాయి అవమానం జరగడం అత్యంత గర్హనీయం. పత్రికా స్వేచ్ఛను కాలరాసే విధంగా సాగుతున్న ఈ ఘటనలు ప్రభుత్వ పనితీరుపై అనేక సందేహాలను లేవనెత్తుతున్నాయి. గుర్తింపు కార్డులు ఉన్నప్పటికీ రక్షణ లేకపోతే వృత్తి ఎలా నిర్వహించాలని జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు. ఈ అనూహ్య ఘటనపై రాష్ట్రంలోని జర్నలిస్టు సంఘాలు తీవ్రంగా మండిపడ్డాయి. ప్రభుత్వాలు మారినా పాత్రికేయుల పట్ల పోలీసుల అహంకారపూరిత వైఖరి మారలేదని వారు నిప్పులు చెరిగారు. అధికారిక గుర్తింపు కార్డులకు విలువ లేకపోతే అసలు ఆ అక్రిడిటేషన్లు ఎందుకు ఇస్తున్నారని పాలక వర్గాలను నిలదీశారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఇలాంటి ఘటనలు పత్రికా స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడి కింద లెక్కగట్టాలని మేధావులు అభిప్రాయపడుతున్నారు. పోలీసుల తీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సరైన స్పందన రావడం లేదని వాపోయారు. జర్నలిస్టుల సహనాన్ని చేతగానితనంగా భావించవద్దని వారు హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతమైతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. మీడియా గొంతును నొక్కేయాలని చూసే శక్తుల వ్యూహాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరికలు జారీ చేశారు. గతంలో కూడా అనేక సందర్భాల్లో విలేకరులపై పోలీసుల దౌర్జన్యాలు జరిగిన దాఖలాలు ఉన్నాయి. పాలకుల కనుసన్నలలోనే ఇటువంటి అరాచకాలు సాగుతున్నాయని ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభంగా వర్ధిల్లుతున్న పత్రికా రంగాన్ని నిర్వీర్యం చేయాలని కొందరు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఒక ఫోటోగ్రాఫర్ పట్ల బల్కంపేటలో జరిగిన అవమానం కేవలం వ్యక్తిగతం కాదు మొత్తం జర్నలిస్ట్ లోకానికి జరిగిన అవమానంగా భావిస్తున్నారు. ప్రభుత్వాలు తక్షణమే స్పందించి బాధ్యులైన పోలీసులపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అప్పుడే ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట పడుతుందని అభిప్రాయపడుతున్నారు. లేనిపక్షంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్య మూలాలు దెబ్బతింటాయని హెచ్చరిస్తున్నారు. పత్రికా స్వేచ్ఛను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అక్రిడిటేషన్ కార్డులకు రాష్ట్రవ్యాప్తంగా పూర్తి స్థాయి ప్రాధాన్యత ఉండేలా పోలీసు శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలి. విధుల్లో ఉన్న విలేకరులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా తగిన వాతావరణం కల్పించాలి. అప్పుడే పత్రికలు స్వేచ్ఛగా తమ బాధ్యతలను నిర్వర్తించడానికి అవకాశం ఉంటుంది. లేనిచో ప్రభుత్వాల వైఫల్యాలు బయటపడకుండా అణచివేసే సంస్కృతి మరింత పెరిగే ప్రమాదం ఉంది. జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడతామని చెప్పే నాయకులు ఈ ఘటనపై స్పందించి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. బాధితునికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని జర్నలిస్ట్ సంఘాలు స్పష్టం చేశాయి. ఈ దుర్ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనల జ్వాలలు ఎగసిపడే అవకాశం ఉంది.



## పుప్పాలగూడ టోల్ గేట్ వద్ద దారుణ రోడ్డు ప్రమాదం





**రాజేంద్రనగర్, విశాల భారతి :**

నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని పుప్పాలగూడ టోల్ గేట్ సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో మూడు వాహనాలు దెబ్బతిన్నాయి. పోలీసుల వివరాల ప్రకారం... ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బందా జిల్లాకు చెందిన సుశీల్ కుమార్ (28), సురేష్ ఇద్దరూ లక్ష్మిగూడ (కాటేదాన్) ప్రాంతంలో నివాసముంటూ వడ్రంగి పనులు చేసుకుంటున్నారు. మంగళవారం హాఫీజ్‌పేట్‌లో పని ముగించుకుని హోండా షైన్ మోటార్ సైకిల్ (AP 28 DV 3174) పై ఇంటికి బయలుదేరారు. పుప్పాలగూడ టోల్ గేట్ సమీపంలోకి రాగానే వెనుక నుంచి అతివేగంగా వచ్చిన వాటర్ ట్యాంకర్ (TS 34 T 1819) బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ వెనుక కూర్చున్న సుశీల్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా, బైక్ నడుపుతున్న సురేష్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. అయితే ట్యాంకర్ డ్రైవర్ రంజిత్ సింహ్ నిర్లక్ష్యంగా వాహనాన్ని ముందుకు నడిపిస్తూ మార్గమధ్యంలో ఉన్న కారు (TS 13 UD 1330) మరియు *స్కూటీ (AP 39 KW 6742)*లను కూడా వరుసగా ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

**ప్రజలకు విజ్ఞప్తి**

రోడ్లపై అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ ప్రాణాంతకమని పోలీసులు హెచ్చరించారు. ముఖ్యంగా హెవీ వాహనాలు, వాటర్ ట్యాంకర్ల డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి రాజీనామా చేయాలి మంత్రి శ్రీధర్ బాబు

**బీజేపీ ప్రభుత్వ హయాంలో దేశ విద్యా వ్యవస్థ పూర్తిగా బంగపడ్డది**

**విశాల భారతి ఇబ్రహీంపట్నం :**

బీజేపీ ప్రభుత్వ హయాంలో దేశ విద్యా వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని, జాతీయ స్థాయి పరీక్షల్లో వరుసగా లోపాలు జరిగినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల కళాశాలలో నిర్వహించిన 'చాత్రోంకి గూంజ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నీట్ పేపర్ లీకేజీతో నష్టపోయిన విద్యార్థుల అభిప్రాయాలు, సమస్యలు, ఆవేదనను తెలుసుకొని .... భవిష్యత్తులో ఎలాంటి లోపాలు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు మంత్రి శ్రీధర్ బాబు పలువురు విద్యార్థుల నుండి సూచనలను సేకరించారు. అలాగే నీట్ పేపర్ లీకేజీ వల్ల విద్యార్థులకు జరిగిన నష్టాన్ని పిపీటీ ప్రజెంటేషన్ ద్వారా యువజన కాంగ్రెస్ నాయకులు విద్యార్థులకు వివరించారు. అంతకు ముందు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి గార్లతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ .... బీజేపీ ప్రభుత్వ హయాంలో దేశ విద్యా వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని, జాతీయ స్థాయి పరీక్షల్లో వరుసగా లోపాలు జరిగినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీ కారణంగా వేలాది మంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని, దీనిపై పోరాడుతున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, విద్యార్థులు చేస్తున్న ఉద్యమాలను అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం లాఠీచార్జీలు, అరెస్టులకు పాల్పడుతోందని అన్నారు. ఎన్ టి ఏ సంస్థ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, దానిపై సమగ్ర సంస్కరణలు చేపట్టి పారదర్శక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ కార్యాచరణ రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే నీట్ పేపర్ లీకేజీపై స్వతంత్ర సంస్థతో విచారణ జరిపి, ఈ అంశంపై పార్లమెంట్ ఉభయ సభల్లో తక్షణమే చర్చ నిర్వహించాలని అలాగే ఈ ఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# నీట్ లీకేజీపై కేంద్రాన్ని నిలదీసిన కాంగ్రెస్

- ఇబ్రహీంపట్నంలో 'చాత్రోంకి గూంజ్' కార్యక్రమం
- విద్యార్థుల అభిప్రాయాలు విన్న మంత్రి శ్రీధర్ బాబు
- ఎన్‌టీఏపై సంస్కరణలు, అమిత్ షా–ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాలకు డిమాండ్



**అబ్దుల్లాపూర్ మెట్ , విశాల భారతి :** నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా నిలదీస్తూ తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల కళాశాలలో నిర్వహించిన 'చాత్రోంకి గూంజ్' కార్యక్రమం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కేంద్ర ప్రభుత్వ విద్యా విధానంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కార్యక్రమంలో నీట్ పేపర్ లీకేజీ కారణంగా నష్టపోయిన విద్యార్థులతో మంత్రి శ్రీధర్ బాబు నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలు, ఆవేదనలను తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పరీక్షలను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించేందుకు విద్యార్థుల నుంచి సూచనలు స్వీకరించారు. అనంతరం యువజన కాంగ్రెస్ నాయకులు పిపిటి ప్రజెంటేషన్ ద్వారా నీట్ లీకేజీ వల్ల విద్యార్థులకు జరిగిన నష్టం, దేశవ్యాప్తంగా ఏర్పడిన పరిస్థితులను వివరించారు. అంతకుముందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. బీజేపీ పాలనలో దేశ విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందని ఆరోపించారు. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో వరుసగా లోపాలు బయటపడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీతో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ అంశంపై పోరాడుతున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు విద్యార్థి ఉద్యమాలను అణచివేయడానికి కేంద్ర ప్రభుత్వం లాఠీచార్జీలు, అరెస్టులకు పాల్పడుతోందని ఆరోపించారు. జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థ (ఎన్‌టీఏ) ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని పేర్కొంటూ, సంస్థలో సమగ్ర సంస్కరణలు చేపట్టి పారదర్శక పరీక్షల నిర్వహణకు పటిష్ఠ కార్యాచరణ రూపొందించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా నీట్ పేపర్ లీకేజీపై స్వతంత్ర సంస్థతో సమగ్ర విచారణ జరిపించి, ఈ అంశంపై పార్లమెంట్ ఉభయ సభల్లో తక్షణమే చర్చ నిర్వహించాలని కోరారు. ఈ ఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు సికిందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు సయ్యద్ ఖాలీద్, యువజన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు యరమల రామచంద్రారెడ్డి, గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పాలడుగు నాగార్జునతో పాటు పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

- ఆటో డ్రైవర్లు, విద్యార్థులు, స్థానికులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన
- నందగిరి వెంకటేష్ ట్రాఫిక్ సి.ఐ




**చౌటుప్పల్ విశాల భారతి:** మున్సిపల్ కేంద్రంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యాదాద్రి జిల్లా ఎస్పీ, చౌటుప్పల్ డివిజన్ ట్రాఫిక్ డీఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సీఐ నందగిరి వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా..చౌటుప్పల్ లోని నారాయణపురం ఎక్స్ రోడ్ వద్ద ఆటో యూనియన్ డ్రైవర్లకు,, స్థానిక ప్రజలకు మరియు చౌటుప్పల్ ప్రభుత్వ కళాశాల,, తూప్రాన్ పేట లోని గురుకుల విద్యార్థులకు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత, సురక్షిత డ్రైవింగ్‌కు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. వాహనం నడిపే సమయంలో హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై వివరించారు. ప్రస్తుతం చౌటుప్పల్ పట్టణంలో జాతీయ రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నందున వాహనదారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ మళ్లింపులు, హెచ్చరిక బోర్డులు, పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. అనంతరం ట్రాఫిక్ సీఐ నందగిరి వెంకటేష్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టానికి దారితీస్తుందని అన్నారు. ట్రాఫిక్ పోలీసులకు సహకరిస్తూ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు సహనంతో వ్యవహరించి, పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, ఆటో యూనియన్ సభ్యులు, ప్రభుత్వ కళాశాల విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రూ. 29 లక్షలతో మహిళా పోలీస్ స్టేషన్

- వెయిటింగ్ హాల్.ప్రభుత్వ విప్,విజయరమణ రావు



**విశాల భారతి పెద్దపల్లి :** పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లోని మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో ₹ 29 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన వెయిటింగ్ హాల్ ను స్థానిక నాయకులతో మరియు పోలీస్ అధికారులతో ప్రారంభం చేసి అనంతరం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్లో ₹ 43 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన జేసీబి వాహనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.పెద్దపల్లి పట్టణంలోని మహిళా పోలీస్ స్టేషన్లో మున్సిపల్ నుండి 29 లక్షల రూపాయలతో షెడ్ నిర్మాణం చేసుకొని ప్రారంభించుకోవడంతో పాటు మొక్కలు నాటడం జరిగింది అలాగే రాబోయే రోజుల్లో పెద్దపల్లి మున్సిపల్లో దశల వారిగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గతంలో మున్సిపల్ పరిధిలో ఏమైనా కార్యక్రమాలు చేయాలంటే జేసీబీ అద్దెకు తెచ్చుకునే పరిస్థితి ఉండేదని దాన్ని దృష్టిలో ఉంచుకొని ఈరోజు మున్సిపల్ కే స్వంతగా 43 లక్షల రూపాయలతో జేసీబీ కొనుగోలు చేసుకొని ప్రారంభించుకోవడం జరిగింది అనంతరం మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లతో అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు అలాగే మహిళా పోలీస్ స్టేషన్ కి పెద్దపల్లి జిల్లా మొత్తంలో 14 మండలలు, 4 మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నుంచి పెద్ద ఎత్తున బాధితుల రావడం జరుగుతుంది కాబ్బటి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీపీ మరియు పోలీస్ బృందం ఆలోచన మేరకు 29 లక్షలతో షెడ్ నిర్మాణం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలు అవసరాల నిమిత్తం అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి రాబోయే సంవత్సర కాలంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి, బస్సు డిపో, కోర్టు మరియు బైపాస్ రోడ్డు పనులు జరుగుతున్నాయని అలాగే పెద్దపల్లి పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ ట్యాంకుల నిర్మాణం మరియు త్రాగు నీటి సమస్య లేకుండా పైపు లైన్స్ వేయడం జరుగుతుందని ప్రజలందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు మున్సిపల్ కమిషనర్, పోలీస్ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను అమలు పరచడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు



**మరిపెడ విశాల భారతి:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి విమర్శించారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలో జరిగిన సిపిఐ పట్టణ సమావేశంలో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా ఏటా కోటి ఉద్యోగాలు, వంద రోజులలో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గింపు, నల్లధనం వెలికితీత, పేదరిక తగ్గింపు, లాంటి మాటలు కోటలు దాటాయి తప్ప ఆచరణలో ప్రజలకు మొండి చేయి చూపిన మోదీ ప్రభుత్వం, లక్షలాది పిల్లల భవితవ్యం నిర్దేశించే నీట్ లాంటి పరీక్ష పేపర్లు లీక్ కావడంతో విద్యార్థులు ఆందోళన చేస్తున్న క్రమంలో వారిపై లాఠీ చార్జ్ చేయడం అమానుషమైన చర్య అని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు, ఇల్లు, చేయూత పెన్షన్లు యువతకు ఉద్యోగాల కల్పన, రైతాంగానికి సాగునీరు అందించడంలో విఫలం కావడమే కాకుండా, వైద్య, విద్యారంగంపై స్పష్టమైన విధానాలు లేకపోవడం రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలకు నిదర్శమని, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలకు ఇచ్చిన స్పష్టమైన హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కట్టడానికి ఆగస్టు 6 నుంచి 14 వరకు మండల కేంద్రాలలో పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అబ్దుల్ రషీద హెంకుడోత్ అమృనాయక్, వనపర్తి నందు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థి ఎన్నికల జోష్..!

- ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యార్థుల మాక్ పోలింగ్
- ఎన్నికల తరహాలో ఓటింగ్ నిర్వహణ: సీఐ నరేష్ కుమార్

**ఆదిలాబాద్ జిల్లా జూలై 22 విశాల భారతి న్యూస్ :** ఇచ్చోడ మండల కేంద్రంలోని విద్యాలయ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన విద్యార్థుల మాక్ పోలింగ్ ఎన్నికల తరహాలో ఉత్కంఠభరితంగా సాగింది. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పాఠశాలలోని ప్రతి తరగతి గదికి ఒక విద్యార్థి హెడ్‌గా వ్యవహరించేలా ఎన్నికల ప్రక్రియ ద్వారా ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. ప్రతి తరగతి నుంచి ఇద్దరు చొప్పున అభ్యర్థులను ఎంపిక చేసి ఎన్నికల్లో పోటీ చేయించారు. విద్యార్థులు తమకు నచ్చిన అభ్యర్థికి బ్యాలెట్ పత్రాల ద్వారా ఓటు వేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి ప్రతి తరగతి గదికి విద్యార్థి హెడ్‌ను ఎన్నుకున్నారు. విద్యార్థుల్లో పోటీ తత్వంతో పాటు ప్రజాస్వామ్య స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఈ మాక్ పోలింగ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సీఐ నరేష్ కుమార్ పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ మార లయ శ్యామ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్ పర్యవేక్షణలో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతో ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## కరెంట్ షాక్‌తో విద్యుత్ సిబ్బంది తీవ్రంగా గాయపడినా పట్టించుకోని అధికారులు..!



- విధి నిర్వహణలో ప్రమాదానికి గురైన కార్మికుడికి పరామర్శ కూడా కరువు
- ఏఈ, ఏడీఈ, లైన్‌మెన్లు ఇప్పటివరకు రాకపోవడంపై బాధితుడి ఆవేదన
- విధి నిర్వహణలో కరెంట్ షాక్‌కు గురైన అన్‌మ్యాన్ కార్మికుడు
- స్తంభంపై నుంచి కిందపడడంతో తీవ్ర గాయాలు
- ప్రమాదం జరిగినా పరామర్శకు రాని విద్యుత్ శాఖ అధికారులు
- "కార్మికుల ప్రాణాలకు విలువ లేదా?" అంటూ బాధితుడి ఆవేదన
- వైద్య, ఆర్థిక సహాయం అందించాలని అధికారులకు విజ్ఞప్తి

**మహబూబాబాద్ జిల్లా కురవి విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం గుండ్రాతిమడుగు గ్రామంలో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ అన్‌మ్యాన్ కార్మికుడు గుగులోత్ శివ విధి నిర్వహణలో కరెంట్ షాక్‌కు గురై విద్యుత్ స్తంభంపై నుంచి కిందపడడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది. వివరాల్లోకి వెళ్తే, పేద తండా గ్రామంలో విద్యుత్ సంబంధిత పనులు నిర్వహిస్తున్న సమయంలో అకస్మాత్తుగా కరెంట్ షాక్ తగలడంతో గుగులోత్ శివ స్తంభం పై నుంచి కిందపడిపోయారు. ప్రమాదంలో ఆయనకు గాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో చికిత్స కోసం తరలించినట్లు సమాచారం. అయితే ప్రమాదం జరిగినప్పటి నుంచి ఇప్పటివరకు విద్యుత్ శాఖకు చెందిన ఏఈ, ఏడీఈ, లైన్‌మెన్లు లేదా ఇతర అధికారులు ఒక్కరూ పరామర్శించడానికి కూడా రాకపోవడం బాధాకరమని బాధితుడు గుగులోత్ శివ ఆవేదన వ్యక్తం చేశారు. "అధికారులకు పని చేయించుకోవడం మాత్రమే తెలుసు. కానీ విధి నిర్వహణలో కార్మికుడు ప్రమాదానికి గురై గాయపడినా కనీసం పరామర్శించేందుకు కూడా రాకపోవడం బాధాకరం. ఇలాంటి పరిస్థితుల్లో అధికారులు ఉన్నా ఒకటే, లేకున్నా ఒకటే" అని ఆయన వాపోయారు. విధి నిర్వహణలో ప్రమాదానికి గురైన తనకు తగిన వైద్య సహాయం, ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఘటనపై అధికారులు స్పందించి న్యాయం చేయాలని గుగులోత్ శివ ప్రభుత్వాన్ని, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను కోరారు.

## రైతులతో కలిసి నూతన మార్కెట్ విలువ ప్రకారం పరిహారం



- తెలంగాణ భూములు పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్
- ఇబ్రహీంపట్నం ఏసీపీ కె పి వి రాజు యాచారం సీఐ, ఎస్ ఐ పలు సమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కారం కొరకు నా వంతుగా కృషి చేస్తానని హామీ
- చట్టాలను అమలు చేయనప్పుడు, చట్టాలను రూపొందించడం ఎందుకు
- మొండిగౌరెల్లి గ్రామంలో 2013 భూ సేకరణ చట్టం ను అమలుచేయని రెవిన్యూ అధికారులు
- రైతులను భయబ్రాంతులకు గురిచేస్తున్న రెవిన్యూ అధికారులు కొంతమంది లీడర్‌లు

**విశాల భారతి ఇబ్రహీంపట్నం:** రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మొండిగౌరెల్లి గ్రామంలో ప్రతిపాదిత పారిశ్రామిక పార్కు కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మూడవ రోజు నిరాహార దీక్ష ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి నాయకులు మాట్లాడుతూ, పారిశ్రామిక పార్కు కోసం సర్వే నెంబర్లు 19, 68, 127లలో మొత్తం 677.29 ఎకరాల భూమిని అధికారులు సర్వే చేశారని, అయితే ఆ సర్వేలో అనేక లోపాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. రైతుల అభిప్రాయాలను పట్టించుకోకుండా, వారి హక్కులను కాలరాస్తూ అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని మండిపడ్డారు. నిరాహార దీక్షలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, రైతుల ప్రాణాధారమైన భూములను ప్రభుత్వం తీసుకుంటే అందుకు తగిన న్యాయం చేయాలని, ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పాత ధరల ప్రకారం పరిహారం నిర్ణయించడం రైతులకు తీవ్ర అన్యాయం అవుతుందని పేర్కొన్నారు. వాస్తవంగా రైతుల పేర్లపై ఉన్న రికార్డు భూమి ఎంత, రైతులు సంవత్సరాలుగా సాగు చేస్తున్న కబ్జా భూమి ఎంత అనే విషయాన్ని అధికారులు స్పష్టంగా వెల్లడించాలని కోరారు. సాగు చేస్తున్న భూములకు సరైన పరిహారం అందించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కబ్జాలో ఉన్న భూములకు పరిహారం చెల్లింపుపై ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదని, దీనిపై వెంటనే స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. భూ సేకరణలో ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఏడీ సర్వేయర్ ఆధ్వర్యంలో రీసర్వే నిర్వహించాలని కోరారు. భూ సేకరణ మొత్తం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలని, రికార్డు భూములు మరియు కబ్జా భూములకు సంబంధించిన పరిహార చెక్కులను ఒకేసారి పంపిణీ చేయాలని అన్నారు. సర్వేలో నమోదు చేసిన రైతుల వివరాలు,ఈ సందర్భంగా మాట్లాడిన రాష్ట్ర అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్, “రైతుల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది. రైతులకు న్యాయం జరిగే వరకు ఈ ఉద్యమం ఆగదు. అధికారులు రాజకీయ నాయకులు, భూ కబ్జాదారుల ప్రయోజనాలను కాకుండా రైతుల ప్రయోజనాలను కాపాడాలి. రైతుల ఆవేదనను ప్రభుత్వం వెంటనే గుర్తించి న్యాయమైన నిర్ణయం తీసుకోవాలి” అని అన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు ఈ దీక్ష కొనసాగిస్తూనే ఉంటామని అన్నారు.

## నేర నియంత్రణలో రాజీ లేదు..

**పెండింగ్ కేసులను వేగంగా పూర్తి చేయాలి .. పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి**




**మొయినాబాద్, జూలై 22(విశాలభారతి):** ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని చేవెళ్ల జోన్ నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్ బుధవారం మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డ్రీమ్ వ్యాలీ రిసార్ట్‌స్‌లో నిర్వహించారు. సమావేశంలో జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసులు, నేర నియంత్రణ చర్యలు, ప్రజా భద్రత అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గ్రేవ్ అన్‌డిటెక్టెడ్ కేసులను సీసీటీవీ ఫుటేజ్, ఫోరెన్సిక్ ఆధారాలు, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో త్వరితగతిన ఛేదించాలని కమిషనర్ ఆదేశించారు. పోక్సో, ఎస్సీ/ఎస్టీ, మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ చార్జ్‌షీట్లను గడువులోగా కోర్టుల్లో దాఖలు చేయాలని, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సైబర్ మోసగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాదకద్రవ్యాల విక్రయం, రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్ వారెంట్ల అమలు, హిస్టరీ షీటర్లు, రౌడీ షీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని, అవసరమైన చోట పీడీ యాక్ట్ కింద ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. అలాగే సీసీటీఎన్ఎస్, ఈసాక్షి వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగిస్తూ కేసుల దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచాలని, బీట్ పోలీసింగ్‌ను బలోపేతం చేసి కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ పేర్కొన్నారు. ప్రతి పోలీసు అధికారి ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో చేవెళ్ల జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్, అడిషనల్ డీసీపీ (ఎస్‌వోటీ) సాయిక్ జహంగీర్, ఏసీపీ బి. కిషన్, సైబర్ క్రైమ్, సీసీఆర్‌బీ, ఐటీ సెల్ అధికారులు, చేవెళ్ల జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలు, సబ్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి పాన్ షాపులపై పోలీసుల కొరడా.. ఇద్దరికి జైలు శిక్ష

**నిబంధనలు ఉల్లంఘించి ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించిన ఇద్దరిపై చర్యలు – హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శంకరయ్య**



**అబ్దుల్లాపూర్ మెట్ , విశాల భారతి :** అర్ధరాత్రి వేళల్లో నిబంధనలకు విరుద్ధంగా పాన్ షాపులు నిర్వహిస్తూ ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించిన ఇద్దరు వ్యక్తులపై హయత్‌నగర్ పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నట్లు పోలీస్ ఇన్‌స్పెక్టర్ శంకరయ్య తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి సమయంలో పాన్ షాపులు తెరిచి ఉంచడంతో నేరస్థులు, అనుమానాస్పద వ్యక్తులు సంచరించే పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన గుడెల్లి యాకయ్య (40), సయ్యద్ ఇర్ఫాన్ (41)లను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అనంతరం వారిని గౌరవ న్యాయస్థానంలో హాజరుపరచగా, కేసును విచారించిన న్యాయస్థానం ఇద్దరికీ రెండు రోజుల సాధారణ కారాగార శిక్ష విధించింది. కోర్టు ఆదేశాల మేరకు వారిని కారాగారానికి తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ శంకరయ్య తెలిపారు. ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా అర్ధరాత్రి వరకు దుకాణాలు నిర్వహించడం, నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యలను పోలీసులు ఏమాత్రం ఉపేక్షించరని, ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని ఇన్‌స్పెక్టర్ శంకరయ్య హెచ్చరించారు.

## "నేను సైతం" కార్యక్రమంపై సైబరాబాద్ సిపి సమీక్ష

**సిసిటివి కెమెరాల జియో ట్యాగింగ్, ఎన్‌విఆర్‌కు మార్పుపై దృష్టి**



**సైబరాబాద్ విశాల భారతి :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా సిసిటివి కెమెరాల జియో ట్యాగింగ్, పర్యవేక్షణ, నిర్వహణపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. స్పెషల్ బ్రాంచ్ డిసిపి సుధీంద్రతో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, దర్యాప్తులో సిసిటివి కెమెరాలు కీలకమని సిపి పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే ఉన్న కెమెరాలన్నింటినీ జియో ట్యాగింగ్ చేసి డిజిటల్ డేటా బేస్‌లో నమోదు చేయాలని, కొత్త కెమెరాలను కూడా వెంటనే జియో ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో కెమెరాల పర్యవేక్షణకు ప్రత్యేక అడ్మిన్‌ను నియమించాలని, పనిచేయని కెమెరాలను త్వరగా మరమ్మత్తు చేయించాలని సూచించారు. డివిఆర్ ఆధారిత వ్యవస్థలను దశలవారీగా ఎన్‌విఆర్ సాంకేతికతకు అప్‌గ్రేడ్ చేయాలని, పోలీస్ స్టేషన్ల నెట్‌వర్క్‌ను ప్రధాన కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు.కెమెరాల నిర్వహణ బాధ్యత వెండర్లదేనని స్పష్టం చేసిన సిపి, జియో ట్యాగింగ్, సాఫ్ట్‌వేర్ వినియోగంపై అధికారులు, సిబ్బంది, వెండర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో "నేను సైతం" కార్యక్రమాన్ని విస్తరించి నివాసాలు, అపార్ట్‌మెంట్లు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థల్లో నాణ్యమైన కెమెరాలు ఏర్పాటు చేసి పోలీసులతో అనుసంధానం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.సాంకేతికతతో సిసిటివి నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం ద్వారా నేరాలు తగ్గుతాయని, ప్రజలకు మెరుగైన భద్రత అందుతుందని కమిషనర్ తెలిపారు.

# ఢిల్లీ ఘటనపై సుప్రీంకోర్టు సుమోటో విచారణ జరపాలి : సిపిఐ

**విద్యార్థులపై పోలీసుల దాడిని ఖండిస్తూ అబ్దుల్లాపూర్‌మెట్‌లో సిపిఐ నిరసన – కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**



**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :**

ఢిల్లీలో ఇటీవల జరిగిన 'ఛలో పార్లమెంట్' నిరసన కార్యక్రమంలో విద్యార్థులు, నిరసనకారులపై పోలీసులు జరిపిన అమానుష దాడిని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ జరిపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల సమితి ఆధ్వర్యంలో మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన బుధవారం రావి నారాయణ రెడ్డి చౌరస్తాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఢిల్లీ ఘటనలో విద్యార్థులు, మహిళలతో పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత అమానుషమని, ఇది పోలీసు వ్యవస్థతో పాటు పాలకులు కూడా సిగ్గుపడేలా చేసే చర్య అని విమర్శించారు.విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీలో గుర్తు తెలియని దుండగులు, మతోన్మాద గుండాలు కూడా పాల్గొన్నారని ఆరోపిస్తూ, వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యావేత్త సోనాం చేపట్టిన శాంతియుత దీక్షలో లేవనెత్తిన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ముందుగానే పరిష్కరించి ఉంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదన్నారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో విద్యార్థుల ప్రాణనష్టానికి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించాలని, విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీకి బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఢిల్లీ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ వెంటనే స్పందించాలని, సుప్రీంకోర్టు సుమోటోగా కేసు నమోదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, అబ్దుల్లాపూర్‌మెట్ మండల సహాయ కార్యదర్శి కేతరాజు నర్సింహా, బీకేఎంయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్ నాయక్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పేరాల గోపి, దౌల రాములు, ఆవుల యాదగిరి, మంగలపల్లి రవి, సాయిలు, సుజాత, వీరేష్, చంటి, నిల, అశోక్, శోభన్, ప్రవీణ్, పాండు, శ్రీను, రవళి తదితరులు పాల్గొన్నారు.

# బోండాలో బొద్దింక.. హోటల్ పరిశుభ్రతపై ఫిర్యాదు

**వినియోగదారుడి ఆందోళన.. తనిఖీలు చేపట్టాలని స్థానికుల డిమాండ్**




**రాజేంద్రనగర్ విశాల భారతి :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బండ్లగూడలో ఓ హోటల్‌లో వడ్డించిన బోండాలో బొద్దింక కనిపించిందంటూ వినియోగదారుడు ఫిర్యాదు చేయడంతో ఆహార భద్రత అంశం మరోసారి చర్చనీయాంశమైంది.బండ్లగూడకు చెందిన మహేష్ కుటుంబ సభ్యులతో కలిసి ఉదయం న్యూ ఉడిపి కృష్ణ హోటల్‌కు టిఫిన్‌కు వెళ్లాడు. అక్కడ ఆర్డర్ చేసిన బోండా తింటుండగా అందులో బొద్దింక కనిపించిందని తెలిపాడు. వెంటనే హోటల్ సిబ్బందిని ప్రశ్నించగా సరైన వివరణ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించాడు.అనంతరం హోటల్‌లోని వంటగది, పరిసరాలను పరిశీలించగా పరిశుభ్రత లోపించినట్లు గుర్తించానని మహేష్ పేర్కొన్నాడు. ఆహార పదార్థాల తయారీలో నాణ్యతా ప్రమాణాలు, పరిశుభ్రత పాటించకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అభిప్రాయపడ్డాడు.ఘటనపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ పరిధిలోని కొన్ని హోటళ్లలో ఆహార భద్రతా నిబంధనలు సక్రమంగా అమలు కావడం లేదని, సంబంధిత అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించే హోటళ్లపై కఠిన చర్యలు తీసుకుని ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

# అమీన్‌పూర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

**సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, స్మశాన వాటిక అభివృద్ధి పనులకు మంత్రి వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన**



**సైబరాబాద్‌విశాల భారతి:** అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి బుధవారం శంకుస్థాపన చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో చేపడుతున్న ఈ పనులు పూర్తయితే ప్రాంతంలో రవాణా, పారిశుద్ధ్యం, పౌర సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయి.ఈ సందర్భంగా నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించారు. అలాగే పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ప్రధాన రహదారుల సౌందర్యవంతీకరణతో పాటు వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సెంట్రల్ మీడియన్ల అభివృద్ధి పనులను కూడా ప్రారంభించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల్లో భాగంగా స్మశాన వాటిక అభివృద్ధి పనులకు కూడా శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ఈ పనుల ద్వారా అమీన్‌పూర్ ప్రాంతంలో పౌర సౌకర్యాలు మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణాలు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,స్థానికులు పాల్గొన్నారు.

# వర్షా భావ నివారణపై శాఖల సమన్వయ సమావేశం



**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :**

వాతావరణంలో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి సూచించారు. బుధవారం మండల కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మండల స్థాయి వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంపిక చేసుకోవాలని, పంటల సాగులో శాస్త్రీయ విధానాలను అనుసరించాలని వివరించారు.అనంతరం ఎంపీడీవో శ్రీవాణి మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో వర్షపు నీటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంటికి ఇంకుడు గుంత, రైతుకు పంటకుంట, ఊరికి ఊటకుంట, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు గ్రామాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో గుంతలు తవ్వి విస్తృతంగా మొక్కలు నాటాలని, వాటి సంరక్షణపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి, విద్యాశాఖ అధికారి జగదీశ్వర్ , మండల ఎంపీఓ మహ్మద్ షఫీ ఉల్లా ఖాన్ , పంచాయతీరాజ్ ఏఈ, మిషన్ భగీరథ ఏఈలు, పశుసంవర్ధక శాఖ వైద్యులు, ఐకేపీ ఏపీఎం, ఈజీఎస్ ఏపీఓ, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తుల్జా ప్రసాద్ ,రాంబాబు,సూరి బాబు,మహ్మద్ అబ్దుల్ భారీ,తిరుపతి, విక్రమ్ కుమార్ గౌడ్ జోష్ణ, రామకృష్ణ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు తదితరులు పాల్గొన్నారు.

# తానీషా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో ఉత్కంఠ

**నాలుగు కీలక పదవులు ఏకగ్రీవం.. రెండు స్థానాలకు పోటీ**



**రాజేంద్రనగర్, విశాల భారతి :** మణికొండలోని తానీషా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. ఈ నెల 26న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో నామినేషన్లు, ఉపసంహరణ ప్రక్రియ పూర్తికావడంతో పలు పదవులు ఏకగ్రీవంగా భర్తీ కాగా, రెండు కీలక పదవులకు పోటీ నెలకొంది. అధ్యక్షుడిగా దామరాజు సీతారాం దాస్, ఉపాధ్యక్షుడిగా వహీద్ ఖాన్, కార్యనిర్వాహక కార్యదర్శిగా రంగారెడ్డి, కోశాధికారిగా వేంకట రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మహమ్మద్ ఇక్బాల్, షాకేబ్ ఆశీన్, రామ్మోహన్ రెడ్డి, హజ్రతయ్య, శివకుమార్, దుర్గారావు, రవీంద్ర ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి పదవికి ఈరన్న, కె. ప్రసాద్ మధ్య పోటీ ఉండగా, సహాయ కార్యదర్శి పదవికి కల్లూరి వెంకటేశ్వరరావు, కృష్ణకుమార్ బరిలో నిలిచారు. దీంతో ఈ రెండు పదవుల ఎన్నికలపై సభ్యుల్లో ఆసక్తి నెలకొంది.ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులకు కాలనీవాసులు అభినందనలు తెలిపారు. నూతన కార్యవర్గం తానీషా నగర్ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

# రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ.. బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు



**రాజేంద్రనగర్, విశాల భారతి :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు (కేటీఆర్) సమక్షంలో వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, ఖానాపూర్ (కోకాపేట డివిజన్-నార్సింగి) గ్రామానికి చెందిన పెద్దపులి కిషన్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. నార్సింగి సర్కిల్ అధ్యక్షుడు కే. విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, నార్సింగి సర్కిల్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే రాజేంద్రనగర్ నియోజకవర్గ మైనారిటీ ఇన్‌చార్జి షేక్ ముక్తార్, గణేష్ ముదిరాజ్, గణేష్ రెడ్డి, మల్లేష్, మహిపాల్, చిరంజీవి, మహేష్, దేవదాస్, రవీందర్, శంకర్, అవిదాస్, యాదయ్య, ప్రతాప్, నవీన్, ఆరిఫ్, ప్రదీప్, ప్రసాద్, ప్రకాష్ తదితరులు హాజరయ్యారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా పార్టీ నాయకత్వం పిలుపునిచ్చింది.

# నీట్ లీకేజీపై కాంగ్రెస్ నిరసన.. దిష్టిబొమ్మల దహనం

**▶ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఆందోళనలో పాల్గొన్న గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్ , విశాల భారతి :** నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పాల్గొని నిరసనకు సంఘీభావం తెలిపారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మలను దహనం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ..నీట్ ప్రశ్నాపత్రం లీకేజీతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలపై సమాధానం చెప్పాల్సిన కేంద్ర ప్రభుత్వం, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులు, విద్యార్థి సంఘాలపై అరెస్టులు, అణచివేత చర్యలకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమన్నారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. నీట్ లీకేజీ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బింగి దేవదాస్ గౌడ్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కరాచారి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వరి నారుమడిలో శాస్త్రీయ పద్ధతులు పాటించాలి

**మండల వ్యవసాయ అధికారి అనూరాధ**



**మొయినాబాద్ జూలై 22(విశాలభారతి):**

వానాకాలం 2026లో వరి సాగు చేపట్టే రైతులు నారుమడి ఏర్పాటు నుంచి నారు నాటడం వరకు శాస్త్రీయ పద్ధతులను పాటించాలని మొయినాబాద్ మండల వ్యవసాయ అధికారి పి. అనూరాధ సూచించారు. వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యవంతమైన నారు, అధిక దిగుబడి మరియు తక్కువ సాగు ఖర్చుతో మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. నారుమడికి నీటి సౌకర్యం ఉన్న ఎత్తైన, సమతల భూమిని ఎంపిక చేసుకోవాలని, ధృవీకరించిన విత్తనాలనే ఉపయోగించాలని సూచించారు. విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయడంతో పాటు శిలీంధ్రాలు, బ్యాక్టీరియా వ్యాధుల నివారణకు వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన మందులను మాత్రమే ఉపయోగించాలని పేర్కొన్నారు. విత్తనాలను శాస్త్రీయ విధానంలో నానబెట్టి సమానంగా మొలక వచ్చిన తర్వాత నారుమడిలో చల్లాలని, నారుమడిలో నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, కలుపు నివారణ, పురుగులు మరియు తెగుళ్ల నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రైతులకు సూచించారు. అవసరమైనప్పుడు మాత్రమే వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన పురుగుమందులను వాడాలని తెలిపారు. నారు వయస్సు సాధారణ రకాలలో 20 నుంచి 25 రోజులు, స్వల్పకాలిక రకాలలో 15 నుంచి 20 రోజులు ఉండాలని, నారు పీకిన 24 గంటలలోపే నాటడం ఉత్తమమని చెప్పారు. ప్రధాన పొలాన్ని సమతలంగా చేసి, సిఫార్సు చేసిన దూరంతో నారు నాటడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ మట్టి పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేపట్టాలని, ఏవైనా సందేహాలు ఉంటే సమీప వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి పి. అనూరాధ రైతులకు విజ్ఞప్తి చేశారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

**▶ పెద్దఅంబర్‌పేట 52వ డివిజన్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణను పరిశీలించిన మాజీ కౌన్సిలర్ గంట లక్ష్మారెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్ , విశాల భారతి :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకొని తమ ఓటరు హక్కును పరిరక్షించుకోవాలని పెద్దఅంబర్‌పేట 52వ డివిజన్ మాజీ కౌన్సిలర్ గంట లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పెద్దఅంబర్‌పేట 52వ డివిజన్‌లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు. అలాగే బీఎల్‌వోలు, బీఎల్ఏలు నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించి వారికి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. ఓటరు జాబితాలో పేరు సక్రమంగా నమోదై ఉండేందుకు ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్‌వో లేదా బీఎల్ఏలకు తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఓటరు నమోదు, సవరణలకు సంబంధించిన ఏవైనా సందేహాలు ఉంటే బీఎల్‌వోలు, బీఎల్ఏలను సంప్రదించి అవసరమైన సహాయం పొందాలని గంట లక్ష్మారెడ్డి కోరారు. కార్యక్రమంలో స్థానిక బీఎల్‌వోలు, బీఎల్ఏలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# యాచారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా కొర్ర అరవింద్ నాయక్

**▶ సర్పంచ్ ల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తా ..**

**▶ నూతన అధ్యక్షులు సర్పంచ్ కొర్రఅరవింద్ నాయక్**

**విశాల భారతి ఇబ్రహీంపట్నం:** యాచారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా మంతన్ గౌరెల్లి గ్రామ సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్‌ను యాచారం మండల సర్పంచ్ ల ఫోరం మండల కార్యవర్గాన్ని బుధవారం మేడిపల్లిలో నిర్వహించిన సమావేశంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా నీలం శ్రీవిద్య (కురుమిద్ద), అంబోజి రమేష్ (తులేకుర్ద్),ప్రధాన కార్యదర్శిగా దేరంగుల శంకర్,(మల్కీజ్ గూడ),గౌరవ ఆధ్యక్షులుగా ముచ్చర్ల సుగుణ సంపత్, (నకర్త మేడిపల్లి)కార్యదర్శులుగా బోడ కృష్ణ (సింగారం),కిషన్ నాయక్ (నల్లవెల్లి),కోశాధికారిగా రమేష్ నాయక్ (కేసీ తండా), సహాయ కార్యదర్శిగా తొట్ట రమేష్ (చింతపట్ల),కార్యవర్గ సభ్యులుగా మాస్కో అనిత శరణం (యాచారం), ఝాన్సీ రమేష్ (తాడిపత్రి), చైతన్య రాజు (నానక్ నగర్), వెన్నెల శేఖర్ (కొత్తపల్లి) ఈ కార్యక్రమంలో సర్పంచ్లు విజయకుమార్, బెల్లీ అశోక్ ,నక్క అలివేలు వెంకటేష్, రాజు, మంగా జంగయ్య, కౌసల్య జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



# వెంకన్నకుంటలోకి మురుగునీరు



**చెరువు కలుషితం – అధికారుల నిర్లక్ష్యంపై ఏసీఫ్ ఆగ్రహం**



**రాజేంద్రనగర్, విశాల భారతి :**

ఆల్ కాలనీస్ ఫెడరేషన్ (ఏసీఫ్ ) బృందం అధ్యక్షులు వినయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేంద్ర బాబు, కార్యవర్గ సభ్యులు వంశీ, మాధవ్ రెడ్డి, రాధాకృష్ణలతో కలిసి వెంకన్నకుంట చెరువును పరిశీలించారు. బండ్లగూడ ఎగువ ప్రాంత కాలనీల నుండి వస్తున్న మురుగునీటిని నేరుగా చెరువులోకి వదులుతున్న దృశ్యాలను చూసి వారు తీవ్ర ఆశ్చర్యం, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 2023లో అప్పటి బీజేఎంసీ నాయకులు, డిప్యూటీ మేయర్ సహకారంతో పాటు ఏసీఫ్ అధ్యక్షుల నిరంతర కృషి ఫలితంగా, చెరువులోకి మురుగునీరు చేరకుండా ప్రత్యేక డ్రైనేజీ లైన్ నిర్మాణానికి దాదాపు రూ. 1 కోటి నిధులు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే గారి సహకారంతో మెడ్ లైఫ్ హాస్పిటల్ సమీపం నుండి వెస్ట్ ఎండ్ కాలనీ వరకు డ్రైనేజీ లైన్ నిర్మాణం పూర్తి చేసినప్పటికీ, ప్రస్తుతం ఆ లైన్‌ను తెరిచి మురుగునీటిని తిరిగి చెరువులోకి మళ్లించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. దీంతో గతంలో చేసిన మొత్తం కృషి మూడేళ్లలోనే వృథాగా మారిందని ఏసీఫ్ బృందం ఆవేదన వ్యక్తం చేసింది. వెంకన్నకుంటలోకి మురుగునీటి ప్రవాహాన్ని వెంటనే నిలిపివేయాలని, చెరువులో చెత్తాచెదారం పడకుండా సరైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను విజ్ఞప్తి చేశారు. అధికారులు తక్షణం స్పందించకపోతే చెరువు పూర్తిగా మురుగు నీటితో నిండిపోయి, ఆ నీరు చుట్టుపక్కల కాలనీల్లోకి ప్రవహించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీనివల్ల వేలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడమే కాకుండా, అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# నీట్ లీకేజీపై కాంగ్రెస్ ఆందోళన

**▶ రాహుల్ గాంధీ అరెస్టును ఖండించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ – ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్**

**అబ్దుల్లాపూర్ మెట్ , విశాల భారతి :** నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టులను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటన అంధకారంలోకి నెట్టిందన్నారు. పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, ముఖ్యంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ లీకేజీపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని విమర్శించారు. ప్రజల గొంతుకను అణచివేయాలనే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సహించదని, విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాత నరసింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గంలోని జిల్లెలగూడ, ప్రశాంతి హిల్స్, బడంగ్‌పేట్ , బాలాపూర్, మీర్‌పేట్ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, జిల్లా కార్యదర్శులు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ కార్యవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, విద్యార్థులు, యువకులు పెద్దఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ



**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :** ఫీనిక్స్ ఫౌండేషన్ డైరెక్టర్ చుక్కపల్లి మధుమతి జన్మదినాన్ని పురస్కరించుకుని అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు. బుధవారం ఫీనిక్స్ ఫౌండేషన్, వావ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కుంట్లూర్, మత్తుగూడ, రాజీవ్ గృహకల్ప, రావి నారాయణ రెడ్డి కాలనీ, జాఫర్‌గూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మొత్తం 3,000 నోట్‌బుక్స్తో పాటు 500 స్టేషనరీ కిట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు విద్యాభ్యాసంలో అవసరమైన ప్రాథమిక సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుకు ప్రోత్సాహం కల్పించడం ఈ కార్యక్రమం ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫీనిక్స్ ఫౌండేషన్ ప్రతినిధి మేకల రమేష్, వావ్ ఫౌండేషన్ ప్రతినిధి నర్సింగ్ రావు, మండల విద్యాధికారి జగదీశ్, మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కట్ట సునీత, నందు సింగ్, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, హైదరాబాద్ యూనిట్ పర్డ్ ఇండియా అండ్ అరైజ్ సొల్యూషన్స్ కార్యదర్శి బోడపాటి బ్రహ్మయ్య, సరోజినితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు సామాజిక సేవకులు పాల్గొన్నారు.

## గంగారం చెరువు సుందరీకరణ పనులపై సమీక్ష

**పనులు వేగవంతం చేయాలని గాంధీ అధికారులకు ఆదేశం**



**సైబరాబాద్ విశాల భారతి :** చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం చెరువు సుందరీకరణ మరియు అభివృద్ధి పనులపై డిప్యూటి కమిషనర్ శ్రీనివాస్, హైడ్రా ఇన్స్పెక్టర్ యూనస్, హైడ్రా అధికారులతో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గంగారం చెరువు అభివృద్ధి పనులకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసి యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులకు సూచించారు. పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. చెరువులో కలుషిత నీరు కలవకుండా చర్యలు తీసుకోవాలని, చెరువు చుట్టూ మురుగు నీటి మళ్లింపు పైపు లైన్, శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయాలని తెలిపారు. చెరువు కట్ట బలోపేతం, అలుగు మరమ్మత్తులు, వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్ నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. తామర పువ్వులు పెంచి చెరువును సుందరంగా తీర్చిద్దుతామని చెప్పారు.గంగారం చెరువును అన్ని హంగులతో అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని గాంధీ వెల్లడించారు. పనుల్లో నాణ్యత పాటించాలని, రాజీపడవద్దని అధికారులకు స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులను కబ్జాలకు గురికాకుండా పూర్తి స్థాయిలో సంరక్షిస్తామని హామీ ఇచ్చారు.

## ఆల్విన్ కాలనీలో వన్ డే వన్ వార్డ్ సమీక్ష


**సమస్యలపై కమిషనర్ తో పిఏసి చైర్మన్ గాంధీ చర్చలు**



**హైదర్ నగర్ విశాల భారతి :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ ఒకటిలో వన్ డే వన్ వార్డ్ కార్యక్రమం జరిగింది. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి సృజన, జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, డిప్యూటి కమిషనర్ చాముండేశ్వరి, మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, కార్పొరేషన్ అధికారులు, కాలనీ వాసులతో కలిసి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీల్లో రోడ్లు, డ్రైనేజి, వీధి దీపాలు, మంచి నీరు వంటి సమస్యలను నివాసితులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పెండింగులో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని, నిధులు మంజూరు చేసి పనుల వేగం పెంచాలని కమిషనర్ ను గాంధీ కోరారు. వర్షాకాలం దృష్ట్యా నాల విస్తరణ, పార్కుల అభివృద్ధి, సుందరీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ప్రతి కాలనీలో పార్కులను అన్ని సౌకర్యాలతో తీర్చిద్దుతామని, బహిరంగ వ్యాయామ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ప్రజలు ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని వర్షపు నీటిని ఒడిసి పట్టాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. ఆల్విన్ కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని గాంధీ హామీ ఇచ్చారు.

## టౌన్ ప్లానింగ్ విభాగంలో భారీ బదిలీలు

**సీఎంసీలో 16 మంది చైన్‌మెన్లకు కొత్త పోస్టింగ్‌లు.. తక్షణమే అమల్లోకి ఉత్తర్వులు**



PROCEEDINGS OF THE COMMISSIONER
CYBERABAD MUNICIPAL CORPORATION
Present: G Srijana I.A.S.,
Commissioner, CMC

Proc.No. E-409136-1/TPS/HO/CMC/2026 364 Dt: 22/07/2026.

Sub: CMC – Establishment – Town Planning Section – Transfers and postings of Chainmans / Ward Officers working in Town Planning Section – Orders issued – Reg.

ORDER:

The following transfers and posting of Chainmen / Ward Officers working in Town Planning Section of CMC are hereby ordered with immediate effect in the interest of administration:

1. Sri Lachaiah, Chainmen presently working in Circle No.46 is transferred and posted to Circle No 47, Ameenpur
2. Sri Lingam, Chainmen presently working in Circle No.48 is transferred and posted to Circle No 53, Moosapet
3. Sri Karan, Chainmen presently working in Circle No.48 is transferred and posted to Circle No 45, Narsingi
4. Sri P. Kumaraswamy, Chainmen presently working in Circle No.50 is transferred and posted to Circle No 49, Serilingampally
5. Sri C Nagaiah, Chainmen presently working in Circle No.52 is transferred and posted to Circle No.51, Allwyn Colony.
6. Sri Mohammed, Chainmen presently working in Circle No.53 is transferred and posted to Circle No.54, Chintal
7. Sri Mallesh, Chainmen presently working in Circle No.54 is transferred and posted to Circle No.50, Madhapur
8. Sri D Ilaiah, Chainmen presently working in Circle NO.55 is transferred and posted to Circle No.52, Kukatpally
9. Sri Md Rafath, Chainmen presently working in Circle No. 55 is transferred and posted to Circle No.59, Dundigal
10. Sri Raziuddin, Chainmen presently working in Circle No.57 is transferred and posted to Circle No.56, Kompally
11. Sri Harish Kumar, Ward Officer presently working in Circle No.58 is transferred and posted to Circle No.60, Medchal
12. Sri Srikanth Naik, Ward Officer presently working in Circle No.58 is transferred and posted to Circle No.57, Gajularamaram
13. Sri Srikanth Goud, Ward Officer presently working in Circle No.58 is transferred and posted to Circle No.55, Jeedimetla
14. Sri Venkat Rao, Ward Officer presently working in Circle No.58 is transferred and posted to Circle No.48, Miyapur
15. Sri D Madhu, Ward Officer presently working in Circle No.60 is transferred and posted to Circle No.58, Nizampet
16. Sri Mohan, Chainmen presently working in Circle No.49 is transferred and posted to Circle No.46, Patancheru

The above officials shall be relieved immediately with instructions to report their new places of posting without fail. The receiving offers shall report their joining to the competent authority.

These orders shall come into force with immediate effect.

COMMISSIONER
Cyberabad Municipal Corporation

To
The individuals
Copy to the concerned Dy. Commissioners for relieving / accepting the individuals
Copy to Zonal Commissioners, CMC for information

Digitally signed by
SRIJANA GUMMALLA
Date: 20-07-2026

**సైబరాబాద్ – విశాల భారతి:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న 16 మంది చైన్‌మెన్లు, వార్డు అధికారులకు పరిపాలనా అవసరాల దృష్ట్యా భారీ ఎత్తున బదిలీలు చేపట్టారు. కమిషనర్ జి. సృజన, ఐఏఎస్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఈ బదిలీలు తక్షణ ప్రభావంతో అమల్లోకి వచ్చాయి. బదిలీ అయిన అధికారులు వెంటనే తమ ప్రస్తుత విధుల నుంచి రిలీవ్ అయి, కొత్త పోస్టింగ్‌లలో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించారు. ఉత్తర్వుల ప్రకారం ఎల్. లచ్చయ్యను సర్కిల్ 46 నుంచి సర్కిల్ 47 (అమీన్‌పూర్)కు, లింగంను సర్కిల్ 48 నుంచి సర్కిల్ 53 (మూసాపేట్)కు, కరణ్ ను సర్కిల్ 48 నుంచి సర్కిల్ 45 (నర్సింగి)కి, పి. కుమారస్వామిను సర్కిల్ 50 నుంచి సర్కిల్ 49 (శేరిలింగంపల్లి)కి, సి. నాగయ్యను సర్కిల్ 52 నుంచి సర్కిల్ 51 (ఆల్విన్ కాలనీ)కి, ఎం. మోహన్ ను సర్కిల్ 53 నుంచి సర్కిల్ 54 (చింతల్)కు బదిలీ చేశారు. అలాగే మల్లేశ్ ను సర్కిల్ 54 నుంచి సర్కిల్ 50 (మాదాపూర్)కు, డి. ఐలయ్యను సర్కిల్ 55 నుంచి సర్కిల్ 52 (కూకట్‌పల్లి)కు, ఎం. రఫత్ ను సర్కిల్ 55 నుంచి సర్కిల్ 59 (దుండిగల్)కు, రజియుద్దీన్ ను సర్కిల్ 57 నుంచి సర్కిల్ 56 (కొంపల్లి)కు, హరీష్ కుమార్ ను సర్కిల్ 58 నుంచి సర్కిల్ 60 (మెడ్చల్)కు బదిలీ చేస్తూ పోస్టింగ్‌లు ఇచ్చారు. ఇక వార్డు అధికారుల్లో శ్రీకాంత్ నాయక్ ను సర్కిల్ 58 నుంచి సర్కిల్ 57 (జవహర్‌నగర్)కు, శ్రీకాంత్ గౌడ్ ను సర్కిల్ 58 నుంచి సర్కిల్ 55 (జీడిమెట్ల)కు, వెంకటరావును సర్కిల్ 58 నుంచి సర్కిల్ 48 (మియాపూర్)కు, డి. మధును సర్కిల్ 60 నుంచి సర్కిల్ 58 (నిజాంపేట్)కు బదిలీ చేశారు. అలాగే మోహన్ ను సర్కిల్ 49 నుంచి సర్కిల్ 46 (పటాన్‌చెరు)కు నియమించారు. బదిలీ అయిన అధికారులు ఆలస్యం చేయకుండా కొత్త విధుల స్థానాల్లో చేరాలని కమిషనర్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. సంబంధిత డిప్యూటీ కమిషనర్లు అధికారులు రిలీవ్ అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, కొత్త స్థానాల్లో విధుల్లో చేరినట్లు నిర్ధారించాలని ఆదేశించారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వచ్చినట్లు పేర్కొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు రక్షణ సామగ్రి అందించాలి

- **సీఐటీయూ సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**




**మొయినాబాద్ జూలై 22(విశాల భారతి):** మొయినాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే రక్షణ సామగ్రి అందజేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన నిర్వహించి, శానిటేషన్ ఇన్స్పెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సీఐటీయూ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ, కార్మికులకు సబ్బులు, నూనెలు, గ్లౌజులు తదితర రక్షణ సామగ్రి కొనుగోలు చేసినప్పటికీ రెండు నెలలుగా పంపిణీ చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. మున్సిపాలిటీ ఏర్పడి చాలా కాలమైనప్పటికీ కార్మికులకు గుర్తింపు కార్డులు అందించలేదని, పలువురికి ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సంక్షేమ సదుపాయాలు కూడా అమలు కావడం లేదని అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కార్మికులకు వెంటనే రైన్‌కోట్లు, రక్షణ సామగ్రి అందించాలని, లేనిపక్షంలో విధులను బహిష్కరించి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మొయినాబాద్ మండల కన్వీనర్ సీహెచ్. ప్రవీణ్ కుమార్, మండల నాయకులు రామచందర్, మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు సుధాకర్, ఉపాధ్యక్షుడు కృష్ణ, మున్సిపల్ కార్మికులు, ఎలక్ట్రీషియన్లు, వాటర్‌మ్యాన్లు తదితరులు పాల్గొన్నారు.



## ముచ్చటగా మూడోసారి?

అగ్ర కథానాయిక పూజాహెగ్డే తెలుగులో పూర్వవైభవం కోసం గట్టి ప్రయత్నాలే చేస్తున్నది. ప్రస్తుతం తెలుగులో దుల్కర్‌సల్మాన్‌తో కలిసి ఓ సినిమాలో నటిస్తున్నదీ భామ. శర్వానంద్ 'జార్‌జ్‌క్రిష్' చిత్రంలో ఆమెనే కథానాయిక అని ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో పూజాహెగ్డే టాలీవుడ్‌లో మరో భారీ ఆఫర్‌ను దక్కించుకున్నట్లు తెలిసింది. అగ్ర హీరో అల్లు అర్జున్‌తో ఈ సొగసరి ముచ్చటగా మూడోసారి జోడీకట్టబోతున్నదని వార్తలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం అల్లు అర్జున్ సైన్స్ ఫిక్షన్ 'రాకా'లో నటిస్తున్నారు. అట్లీ దర్శకుడు. ఈ సినిమా పూర్తయిన తర్వాత లోకేష్ కనకరాజ్ డైరెక్షన్‌లో బన్నీ సినిమా కన్‌ఫర్మ్ అయిన విషయం తెలిసిందే. ఈ సినిమా తాలూకు అధికారిక ప్రకటన కూడా వెలువడింది. ఇందులో పూజాహెగ్డే కథానాయికగా ఖరారయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఫిల్మ్‌నగర్ టాక్. గతంలో అల్లు అర్జున్-పూజాహెగ్డే జోడీ 'డీజే' 'అల వైకుంఠపురములో' వంటి హిట్ చిత్రాల్లో కలిసి నటించారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.